# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 44 | శుక్రవారం 14-02-2025 | పేజీలు : 12 | వెల-6




## ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం: నారా లోకేశ్

**తైవాన్ అధికారుల బృందంతో మంత్రి నారా లోకేశ్ భేటీ**

**తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్‌తో మంత్రి చర్చలు**

**ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం కోరిన మంత్రి**

**ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధితో లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు**




ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివ ృద్ధికి తైవాన్ సహకారం కోరారు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్. ఉండవల్లి నివాసంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్‌తో నారా లోకేశ్ చర్చలు జరిపారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ తయారీ రంగాల్లో తైవాన్ అగ్రగామిగా ఉంది. సమావేశంలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివ ృద్ధికి తైవాన్ తీసుకొచ్చిన పాలసీలు, తీసుకున్న చర్యల గురించి నారా లోకేశ్ తైవాన్ ప్రతినిధుల బ ృందాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివ ృద్ధికి తీసుకొచ్చిన పాలసీలు, అనుమతుల దగ్గర నుండి ఉత్పత్తి ప్రారంభం వరకూ ప్రభుత్వం నుండి అందిస్తున్న సహకారం గురించి మంత్రి వివరించారు.

-మిగతా2లో

## ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో అనుకున్న పనులు

# అనుకున్న సమయానికి జరగాల్సిందే

**అన్ని అనుమతులు, నిధులు ఉన్న ప్రాజెక్టుల్లో**

**జాప్యాన్ని సహించేది లేదు**

**2027 జూన్ లక్ష్యంగానే**

**పోలవరం పనులు జరగాలి**

**పోలవరం ఫలితాలు వచ్చేనాటికి**

**ఉత్తరాంధ్ర సుజల స్రవంతి**

**అదుబాటులోకి రావాలి**

**గ్రౌండ్ వాటర్ పెంపుపై ప్రణాళికకు**

**నాలుగు శాఖల మంత్రులతో కమిటీ**

**వెలుగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక ఫోకస్...**

**త్వరలోనే ప్రాజెక్టును సందర్శిస్తా**


**జలవనరుల శాఖపై సమీక్షలో**

**సీఎం చంద్రబాబు నాయుడు**

2లో

అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 13 : పల్లె వెలుగు

సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో లక్ష్యాల మేర పనులు జరగాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి తీరని ద్రోహం చేసిందని...వాటిని సరిదిద్ది, రైతులకు సాగునీరు అందించాలంటే....లక్ష్యాలను చేరుకునేలా వేగంగా పనులు జరగాలని అన్నారు. ముఖ్యంగా పోలవరం వంటి భారీ ప్రాజెక్టుల్లో ఈ రోజుకు ఎంత పని జరగాలి, ఈ నెలకు ఎంతపని జరగాలనేది లక్ష్యంగా పెట్టుకుని ఆ మేరకు పనులు పూర్తి అయ్యాయా లేదా అనేది సమీక్షించుకోవాలని సీఎం అన్నారు. నిర్దేసించుకున్న లక్ష్యాల మేర పనులు జరగకపోతే....ఇటు అధికారులు, అటు కాంట్రాక్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఎం అన్నారు. అనుమతులు ఉండి, నిధుల సమస్యలేని ప్రాజెక్టుల్లో జాప్యాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇరిగేషన్ శాఖపై సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వివిధ సాగునీటి ప్రాజెక్టుల పనులు, కొత్తగా చేపట్టే ప్రాజెక్టులపై సిఎం సమీక్ష చేశారు. ముందుగా పోలవరం పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. మొత్తం 1379 మీటర్ల డయాఫ్రం వాల్ నిర్మాణం జరగాల్సి ఉందని....





# వేట మొదలు

**వైసీపీ మాజీల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు**

**తర్వాత లిస్టులో జోగి, కొడాలి, పేర్ని**

**బియ్యం దొంగతనం కేసులో పేర్ని నాని**

**'అగ్రిగోల్డ్' కేసులో ఇరుక్కున్న జోగి కుటుంబం**

**చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో కూడా..**

**గుడివాడ టీడీపీ ఆఫీసుపై దాడిలో**

**కొడాలి నానిపై త్వరలో కేసు**

2లో

వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ ఆఫీసులపైనా, చంద్రబాబు ఇంటిపైనా దాడులకు పాల్పడిన వారంతా ఉమ్మడి క ృషా?జిల్లాకు చెందిన వైసీపీ నేతలే. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్‌తో పాటు మాజీ మంత్రులైన జోగి రమేశ్, పేర్ని నాని, కొడాలి నాని, వెలంపల్లి శ్రీనివాస రావుతో పాటు దేవినేని అవినాశ్ సాగించిన అడ్డగోలు వ్యవహారాలు అన్నీ ఇన్నీ కావు. నాడు అధికార గర్వంతో విర్రవీ గిన వారి భరతం పట్టేందుకు కూట మి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. అసలైన చేప గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ తాజాగా వలకు చిక్కారు. టీడీపీ ఆఫీసుపై దాడికి సంబంధించి కీలక సూత్ర ధారి, పథక రచనకు శ్రీకారం చుట్టిన వంశీమోహన్ కేసు నుంచి తప్పించు కునేందుకు ఫిర్యాదుదారుడినే ప్రలోబ ెపెట్టాడన్న ఫిర్యాదులపై అరెస్ట య్యారు. గతంలో చంద్రబాబు కుటు ంబంపై వంశీ ఎన్నో వ్యక్తిగత దూష ణలు చేశారు. సభ్యసమాజం వినలేని మాటలతో పాటు కుటుంబాన్ని కి ంచపరిచే వ్యాఖ్యలు చేశారు.

## వల్లభనేని వంశీపై కిడ్నాప్ కేసు..

**గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసు**

**కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసినట్టు కేసు నమోదు**

**వంశీపై ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ బంధువులు**

వివరాలు 2లో



**జేఈఈ టాపర్ మనోజ్ఞను అభినందించిన మంత్రి నారా లోకేశ్**



2లో

## ఏఐ డబుల్ ఇంజన్!

**హైదరాబాద్, ఫిబ్రవరి 1** ప్రపంచగతిని మార్చబోతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)లో తెలంగాణ విద్యార్థులు, పరిశ్రమల్లో నిపుణులు, ప్రభుత్వ అధికారులు మొత్తం 1.2 లక్షల మందికి శిక్షణ ఇచ్చే బ ృహత్తర కార్యక్రమానికి ముందడుగు పడింది. అంతేకాకుండా రాష్ట్రంలో వ్యవసాయం, ట్రాఫిక్ రంగాల్లో భారీఎత్తున ఏఐని వినియోగించేందుకు మార్గం సుగమం అయ్యింది. ఇందుకు సంబంధించి ఆయా రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏఐలో శిక్షణ, సాంకేతిక సహకారం అందించేందుకు రెండు ప్రపంచ దిగ్గజ ఐటీకంపెనీలు మైక్రోసాఫ్ట్, గూగుల్ సిద్ధమయ్యాయి. ఈ మేరకు రెండు కంపెనీలతో గురువారం రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ నిర్మించిన భవనం ప్రారంభం సందరరేగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒక ఒప్పందం కుదరగా, టీ హబ్‌లో ముఖ్యమంత్రి సమక్షంలోనే జరిగిన మరో కార్యక్రమంలో గూగుల్‌తో మరో ఒప్పందం చేసుకున్నారు.

-మిగతా2లో

**తెలంగాణతో చేతులు కలిపిన మైక్రోసాఫ్ట్, గూగుల్**

**500 బడుల్లో 50 వేల మందికి ఏఐ పాఠాలు**

**50 వేల ప్రభుత్వ ఉద్యోగులకు ఏఐ శిక్షణ!**

**డేటా సెంటర్లలో 15వేల కోట్ల పెట్టుబడులు**

**ప్రకటించిన మైక్రోసాఫ్ట్ యాజమాన్యం**

**వ్యవసాయం, ట్రాఫిక్‌లో గూగుల్ ఏఐ అండ**

**డిజిటల్ డివైడ్ తగ్గించడంతో సాయం**

**ఒకే రోజు ఇరు కంపెనీల భారీ ప్రణాళికలు**

**ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో ఒప్పందాలు**

**భవిష్యత్తు అంతా కృత్రిమ మేధదే**

**టెక్నాలజీలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ**

**మైక్రోసాఫ్ట్ కొత్త భవనం ప్రారంభోత్సవంలో సీఎం**

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధింపు

**రాష్ట్రపతి పాలన విధిస్తున్నట్లు**

**కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్**


**ముఖ్యమంత్రి బీరెన్ సింగ్**

**రాజీనామా చేసిన రోజుల**

**వ్యవధిలోనే రాష్ట్రపతి పాలన**

**జాతుల మధ్య ఘర్షణతో**

**ట్టుడుకుతున్న మణిపూర్**




మణిపూర్‌లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధించింది. జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.

2లో

# ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో అనుకున్న పనులు అనుకున్న సమయానికి జరగాల్సిందే

గత నెల ప్రారంభమైన డయాఫ్రం వాల్ పనుల్లో ఇప్పటి వరకు 35 మీటర్లు పూర్తి అయ్యిందని...ఇంకా 1344 మీటర్లు పూర్తి చెయ్యాల్సి ఉందని అధికారులు వివరించారు. పోలవరం ఎడమ కాలువ కనెక్టివిటీ పనుల్లో కొంత జాప్యం జరిగిందని అధికారులు చెప్పగా.... పనులు వేగవంతం చేయాలని...వచ్చే సమీక్ష నాటికి ప్రోగ్రెస్ కనిపించాలని సిఎం తెలిపారు. పోలవరం కాలువల సామర్థ్యం విషయంలో మొదట ఎంత సామర్థంతో(17500 క్యూసెక్కులు) అయితే డిజైన్ చేశారో..అంత సామర్థ్యం మేర నిర్మాణం చేపట్టాలని సిఎం సూచించారు. అనుమతులు, నిధులు ఉన్న పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా జరగాలని సిఎం సూచించారు. 2027 జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తి అవ్వాలనే లక్ష్యంతో పనులు చేయాలని ఆదేశించారు. ఏ కారణాల చేత అయినా 2027 జూన్ నాటికి ఆ పనులు పూర్తి కాకపోతే.... 2027 డిసెంబర్‌కు ఖచ్చితంగా పనులు పూర్తి చెయ్యాలని సిఎం తెలిపారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి నీళ్లు విశాఖకు తీసుకువెళ్లే సమయానికి....ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు కూడా అందుబాటులోకి రావాలని...తద్వారా గోదావరి నీటి ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు మళ్లించే అవకాశం లభిస్తుంద నిసిఎం అన్నారు. చింతలపూడి లిఫ్ట్ పనులకు సంబంధించి కోర్టుల్లో ఉన్న సమస్యలు పరిష్కరించి పనులు గాడిన పెట్టాలని సిఎం సూచించారు. వెలిగొండ విషయంలో జరుగుతున్న జాప్యంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నా చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానని....ఆ ప్రాంత అవసరాలు గుర్తించి 2014-19 మధ్యలో అత్యంత ప్రాధాన్యం ఇచ్చి పనులు ముందుకు తీసుకువెళ్లానని అన్నారు. కానీ తరువాత వచ్చిన ప్రభుత్వం డ్రామాలు చేసి పూర్తికాని ప్రాజెక్టున ప్రారంభోత్సవాలు చేసింది..దీని వల్ల ఆ ప్రాంత వాసులకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. 25 ఏళ్ల క్రితం అనుకున్న ప్రాజెక్టు నేటికీ పూర్తికాకపోవడం బాధాకరం అని వ్యాఖ్యానించిన సిఎం...ఈ ప్రాజెక్టుపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేసిన మోసాలను కూడా ప్రజలకు వివరించి...మనం ఎలా న్యాయం చెయ్యబోతున్నామో కూడా చెప్పాలని అన్నారు. అధికారులు ఈ ప్రాజెక్టు పూర్తిపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని తాను కూడా ఈ ప్రాజెక్టును సందర్శించి త్వరితగతిని ప్రాజెక్టు పూర్తికి చర్యలు చేపడతానని సిఎం అధికారులకు సూచించారు.

**పోలవరం-బనకచర్ల కార్పొరేషన్** రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును పట్టాలెక్కించాలని సిఎం అన్నారు. పోలవరం - బనకచర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. దీనిపై కసరత్తు చేయాలని ఆదేశించారు. నిధుల సమీకరణకు కేంద్రంతో చర్చిస్తున్నామని...దీనిపై పలు ఆలోచనలు ఉన్నట్లు సిఎం తెలిపారు. ఇకపోతే పంట కాలువల ఆపరేషన్ అండ్ మేనేజ్మెంట్ ను ప్రైవేటు సంస్థలకు ఇచ్చే అంశాన్ని సిఎం ప్రస్తావించారు. ఇరిగేషన్ డెవల్మెంట్ కార్పొరేషన్ కింద ఉన్న వెయ్యికిపైగా చిన్న లిఫ్టులను మళ్లీ అందుబాటులోకి తెచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా సమీక్షలో చర్చించారు.

**భూగర్భజలాల పెంపు నా కల** భూగర్భజలాల పెంపు అంశంపై తాను మొదటి నుంచి ప్రయత్నం చేస్తున్నానని సిఎం వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్రంలో సైతం భూగర్భ జలాల పెంపునకు అనేక చర్యలు తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భూమిలో 3 నుంచి 9 మీటర్లలోపు భూగర్భజాలాల లభ్యత ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. రిజర్వాయర్లలో నీటిని సమృద్ధిగా ఉంచి బెస్ట్ వాటర్ మేనేజ్మెంట్ చేయడంతో పాటు....భూమిలో నీటి లభ్యత పెంపు కోసం కూడా అన్ని శాఖలు కలిసి పని చేయాలని సిఎం అన్నారు. భూగర్భజలాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక కోసం పంచాయతీ రాజ్, ఫారెస్టు, ఇరిగేషన్, వ్యవసాయ, మునిసిపల్ శాఖ మంత్రులతో కలిసి కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. గ్రౌండ్ వాటర్ పెంపు, పచ్చదనం పెంపుపై కమిటీ కసరత్తు చేసి సూచనలు చేస్తుందని అన్నారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు...ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం: నారా లోకేశ్

స్పీడ్ ఆఫ్ డూయింగ్ పద్దతిలో కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి పలు ఉదాహరణలతో వివరించారు. 2014-19 వరకూ తిరుపతిలో ఎలక్ట్రానిక్స్ క్లస్టర్స్ ఏర్పాటు చేసి కల్పించిన మౌలిక సదుపాయాలు, అక్కడ ఏర్పాటైన అనేక కంపెనీలు తద్వారా వేలాదిగా యువతకు లభించిన ఉద్యోగ అవకాశాల గురించి తైవాన్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. అందుకే వీటిని ప్రాధాన్యత రంగాలుగా గుర్తించి పని చేస్తున్నామని నారా లోకేశ్ అన్నారు. తైవాన్‌లో ఉన్న అనేక కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలనే ప్రణాళికలతో ఉన్నాయని, ఆ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేందుకు సహకారం అందించాలని లోకేశ్ కోరారు. ఆయా కంపెనీలు సులభంగా కార్యకలాపాలు ప్రారంభించే విధంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ ప్రత్యేక పార్కులు ఏర్పాటుకు సహకరించాలని మంత్రి కోరారు. ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తైవాన్ బృందం తెలిపింది. ఈ సమావేశంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్, నెక్సస్ ఇండో కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ ఎరిక్ చాంగ్, ఏపీ ప్రభుత్వం తరపున ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.

# వేట మొదలు

**జోగి రమేశ్ చుట్టూ ఉచ్చు** చంద్రబాబు ఇంటిపై దాడికి ప్రయత్నించిన మాజీమంత్రి జోగి రమేశ్ ఇప్పటికే విచారణను ఎదుర్కొంటున్నారు. నేడో రేపో ఆయన అరెస్టు కాక తప్పదు. అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకుని అగ్రిగోల్డ్ భూములను బలవంతంగా కొనుగోలు చేశారని కూడా ఈయనపై అభియోగాలు ఉన్నాయి. ఈ కేసులో జోగి రమేశ్ తనయుడు ఇప్పటికే అరెస్ట్ అయ్యాడు. జోగి రమేశ్ తెలివిగా తప్పించుకున్నా.. అధికారాన్ని మాత్రం అడ్డగోలుగా దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడులకు పాల్పడిన తరుణంలోనే చంద్రబాబు ఇంటిపై కూడా దాడి చేయటానికి జోగి రమేశ్ సారథ్యం వహించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో కూడా జోగి తప్పించుకునే పరిస్థితి లేదు. విచారణ పూర్తయితే ఆయన్ను అరెస్టు చేసే అవకాశముంది.

**నేడోరేపో కొడాలి నాని కూడా..** గుడివాడకు చెందిన మరో మాజీమంత్రి కొడాలి నాని అధికారం మత్తులో చంద్రబాబును, ఆయన కుటుంబాన్ని తిట్టని తిట్టులేదు. ఆయన బూతులకు సభ్యసమాజం తలవంచుకోవాల్సి వచ్చింది. అధికార బలంతో, బూతులతో పేట్రేగిపోయిన కొడాలి నాని గుడివాడ టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనలో సూత్రధారుడిగా ఉన్నారు. టీడీపీ కార్యాలయంపై తన అనుయాయులను ఉసిగొల్పారన్న ఆరోపణలు ఉన్నాయి. వీటిపైనా కూటమి ప్రభుత్వం విచారణ కు ఆదేశించనుంది. ఇదే జరిగితే కొడాలి నాని అరెస్టు కాక తప్పదు. అలాగే, టీడీపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి ఘటనలో దేవినేని అవినాశ్‌కు, టీడీపీ నేతలను ఇష్టానుసారంగా బూతులు తిట్టిన వెలంపల్లి శ్రీనివాసరావు కూడా తర్వాత లిస్టులో ఉన్నారు.

# వల్లభనేని వంశీపై కిడ్నాప్ కేసు..

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ రాయదుర్గంలోని మైహోం భుజాలోని అపార్ట్ మెంట్ లో ఉన్న ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకుని విజయవాడకు తరలిస్తున్నారు. వంశీపై కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్లతో పాటు బీఎన్ఎస్ సెక్షన్లు 140(1), 308, 351(3), రెడ్ విత్ 3(5) కింద కేసు నమోదు చేశారు. మొత్తం 7 సెక్షన్ల కింద కేసు నమోదయింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి జరిగింది. ఈ దాడిపై పార్టీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవలే ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో ఆయన హాజరై ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. రెండు రోజుల క్రితం వల్లభనేని వంశీకి చెందిన అనుచరులు సత్యవర్ధన్ ను కోర్టుకు కారులో తీసుకొచ్చారు. అనంతరం కోర్టు నుంచి నేరుగా వెళ్లి వంశీని సత్యవర్ధన్ కలిశారు. ఆ తర్వాత సత్యవర్ధన్ ను వంశీ విశాఖకు పంపించారు. ఈ క్రమంలో సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి, బెదిరించారని ఆయన బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో, సత్యవర్ధన్ ను పోలీసులు విచారించగా... కేసు విత్ డ్రా చేసుకోవాలని తనను కిడ్నాప్ చేసి బెదిరించారని తెలిపారు. ఈ క్రమంలో వల్లభనేని వంశీ ఆయన అనుచరులపై పటమట పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఏఐ డబుల్ ఇంజన్!

ఈ రెండు సందరాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, టెక్నాలజీ రంగంలో భారీ ఉద్యోగ అవకాశాలకు కృత్రిమ మేధ అత్యంత కీలకం కాబోతుందని చెప్పారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రకటించారు. ఐటీరంగంలో ఇప్పటికే హైదరాబాద్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోందన్నారు. ఏఐతో రాష్ట్రం మరింత ప్రత్యేకత సాధిస్తుందని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఐటీ ప్రయాణంలో ఈ రోజు కీలక మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు. 11 లక్షల చదరపు అడుగుల విస్తీర?ంలో అధునాతన ప్రమాణాలతో 2,500 ఉద్యోగులకు సరిపడేలా మైక్రోసాఫ్ట్ కొత్త భవనం నిర్మించడం మనందరికీ గర్వకారణమని చెప్పారు. మైక్రోసాఫ్టకు, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని, మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ నగరం పేరు ప్రపంచ వ్యాప్తమైందని గుర్తు చేసుకున్నారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో ఇక్కడి యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. ఏఐ ఫౌండేషన్ అకాడమీలో ప్రభుత్వానికి మైక్రోసాఫ్ట్ భాగస్వామిగా ఉంటుందని ప్రకటించారు. ఈ భాగస్వామ్యంతో 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశ పెడతామని చెప్పారు. ప్రభుత్వ పాలన, ప్రజాసేవల్లోనూ ఏఐని ఉపయోగిస్తామని ప్రకటించారు. ఏఐ రంగంలో పెట్టుబడి హైదరాబాద్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేస్తుందని, కొత్త కంపెనీలకు మార్గదర్శనం లభిస్తుందని, ఏఐ టూల్స్ అందుబాటులోకి వస్తాయని, అంతర్జాతీయ పరిచయాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి చెప్పారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్‌ను ఏర్పాటు చేస్తుందని గర్వంగా చెబుతున్నానన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు మైక్రోసాఫ్ట్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మైక్రోసాఫ్ట్ నిబద్ధత తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని వ్యాఖ్యానించారు.

**మెరుగైన పాలనకు ఏఐతోడు** టీ-హబ్‌లో గూగుల్ ఒప్పంద కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, ఏఐ వినియోగంలో తెలంగాణ దార్శనికతకు గూగుల్ సహకారం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఏఐ టెక్నాలజీతో కీలక రంగాలలో విప్లవాత్మక మార్పులు తేవాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. మెరుగైన పాలన, ఆర్థిక పురోగతితో పాటు ప్రజా సేవలను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నామని, ఈ లక్ష్య సాధనలో గూగుల్ ఒప్పందం కీలకంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గూగుల్ ఇండియా కంట్రీ మేనేజర్ ప్రీతి లోబానా మాట్లాడుతూ, ఏఐ ఆధారిత మానవ వనరులను పెంచడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడం, వ్యవసాయం, విద్య లాంటి కీలక రంగాల్లో పని చేయటం ఉత్సాహంగా ఉందని అన్నారు.

**500 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ బోధన** మైక్రోసాఫ్ట్ అడ్వాంటేజ్ తెలంగాణ పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఏఐని పరిచయం చేసేందుకు ప్రాథమిక కోర్సులు ప్రారంభించనుంది. దీనికోసం మైక్రోసాఫ్ట్ ప్రత్యేకంగా ఏఐ ఫౌండేషన్స్ అకాడమీ ఏర్పాటుచేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రభుత్వ పాఠశాలల్లో 100 మంది చొప్పున మొత్తం 50 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. ఏఐ ఇండస్ట్రీ ప్రో పేరుతో చిన్న, భారీ పరిశ్రమల్లోని 20 వేల మంది నిపుణులకు ఏఐ నైపుణ్యాలపై శిక్షణ ఇస్తారు. ఏఐ గవర్న్ ఇనీషియేటివ్ పేరుతో 50 వేల మంది ప్రభుత్వ అధికారులకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ వంటి కీలకమైన రంగాలలో శిక్షణ ఇస్తారు.

**రూ. 15 వేల కోట్ల పెట్టుబడులు** తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపిస్తామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఏఐ నాలెడ్జ్ హబ్‌తో పాటు ఏఐ అభివృద్ధికి క్లౌడ్-ఆధారిత మౌలిక సదుపాయాలు ఇందులో ఉంటాయి. రాష్ట్రంలో వేల మంది ఉద్యోగులకు ఉపయోగపడేలా ఉత్తమ పరిశోధన పద్ధతులు అందుబాటులో ఉంచుతుంది. ఏఐ అభివృద్ధితో పాటు రాష్ట్రంలో హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్లలో పెట్టుబడులను రెట్టింపు చేస్తామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఇంతవరకు ప్రకటించిన పెట్టుబడులకు అదనంగా రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది.

**విద్య, వ్యవసాయంలో గూగుల్ సహకారం** విద్య, వ్యవసాయం, సుస్థిరాభివృద్ధి, పరిపాలన, రవాణా, తదితర కీలక రంగాల్లో ఏఐ ఆధారిత సేవలు, పరిష్కారాలు అమలుచేస్తామని గూగుల్ తెలిపింది. భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా డిజిటల్ నైపుణ్యాలతో శ్రామిక శక్తిని సన్నద్ధం చేసేందుకు వ్యూహాత్మక సహకారం అందించనుంది. రైతులకు వ్యవసాయ సంబంధిత ఏఐ ఆధారిత పరిష్కారాలు అందించనుంది. రవాణా సదుపాయాలను మెరుగుపరిచే డేటా ఇంటిగ్రేషన్ సదుపాయాల కల్పనలోనూ భాగస్వామ్యం పంచుకుంటుంది. గూగుల్ ఫర్ ఎడ్యుకేషన్ ద్వారా ఏఐ నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమాలపై దృష్టి సారిస్తుంది. ఎంపిక చేసిన పాఠశాలల్లో డిజిటల్ అభ్యసన పద్ధతులను ప్రారంభిస్తుంది. గూగుల్ వర్క్ స్పేస్, క్రోమ్ సర్వీసెసను అందిస్తుంది. రైతులకు అవసరమైన ఇన్‌పుట్, మార్కెటింగ్ సదుపాయాలన్నీ అనుసంధానం చేస్తూ తెలంగాణ వ్యవసాయ నెటవర్క్‌ను ప్రారంభిస్తుంది.

**అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి**
**ఓఆర్ఆర్ లోపల ఉన్న**
**కోర్ అర్బన్ ఏరియాపై సీఎం రేవంత్ ఆదేశం** ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) లోపల ఉన్న కోర్ అర్బన్ ఏరియాను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకువెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి పురపాలక శాఖ అధికారులకు సూచించారు. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన డ్రోన్ సర్వేను కోర్ అర్బన్ ఏరియా మొత్తం నిర్వహించాలని ఆదేశించారు. గురువారం పురపాలక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగరంలో ఇళ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, మురుగునీటి వ్యవస్థకు సంబంధించి పూర్తి వివరాల్ని సకరించాలని, తద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలను మెరుగుపరచవచ్చని సూచించారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైతే గూగుల్ సాంకేతిక సహకారం తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రధానమైన 7 కూడళ్లలో ఫ్లై-ఓవర్ నిర్మాణాలు చేపట్టేందుకు సీఎం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. భూసేకరణ, ఇతర పనులు పూర్తిచేసి వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలన్నారు. చెరువుల పునరుద్ధరణ, నాలాల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

# జేఈఈ టాపర్ మనోజ్ఞను అభినందించిన మంత్రి నారా లోకేశ్

**కష్టానికి ప్రత్యామ్నయం లేదన్న మంత్రి లోకేశ్**

**జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే కష్టపడాల్సిందేనని వ్యాఖ్య**

**మనోజ్ఞ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించిన మంత్రి**

జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కష్టపడటం ఒక్కటే మార్గం, ఎటువంటి దగ్గర దారులు ఉండవని ఏపీ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. జేఈఈ (మెయిన్స్)- 2025లో నూటికి నూరుశాతం మార్కులు సాధించిన గుత్తికొండ మనోజ్ఞను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచావు, మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఏ అవసరం ఉన్నా ఒక్క మెసేజ్ పెట్టు అన్నగా అండగా ఉంటానని ఫోన్ నెంబర్ ఇచ్చారు. ప్రతి బిడ్డ విజయంలో తల్లిపాత్ర ఏంటో తనకు తెలుసు అంటూ ఆమె తల్లిని కూడా లోకేశ్ సత్కరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న మనోజ్ఞ తండ్రితో కరికులం ప్రక్షాళనపై చర్చించారు. ఇండస్ట్రీకి అవసరమైన కరికులం ఉండాలనేది తన ఆలోచన, జాబ్ రెడీ యూత్ ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి చెప్పారు. ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువతను ప్రోత్సహించాలనేది తన ధ్యేయమని అన్నారు. కేజీ టు పీజీ విద్యలో చేస్తున్న మార్పుల గురించి వివరించారు. నాలుగేళ్ల ఇంజనీరింగ్ చదివి సాధించలేని ఉద్యోగం... నాలుగు నెలలు అమీర్ పేట లో కోర్స్ చేసి ఎలా సాధిస్తున్నారనేది నా ప్రశ్న. విద్యార్థి కాలేజీ నుంచి బయటకు రాగానే ఉద్యోగం సాధించేలా తయారు కావాలన్నది తన ఆకాంక్షగా మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధింపు

ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం కొద్ది రోజుల వ్యవధిలోనే కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది. మణిపూర్ గవర్నర్ సమర్పించిన నివేదికతో పాటు ఇతర నివేదికల సమాచారాన్ని పరిశీలించిన మీదట అక్కడ రాజ్యాంగబద్ధ పాలనను కొనసాగించే పరిస్థితి లేదని అంచనాకు వచ్చామని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతికి సంక్రమించిన అధికారాలతో రాష్ట్రపతి పాలన విధిస్తూ నిర?యంతీసుకున్నట్లురాష్ట్రపతిద్రౌపదిముర్ముఆదేశాల్లో పేర్కొన్నట్లు వెల్ల డించింది.

# కానాల ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటాం మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



నంద్యాల ప్రతినిధి :-ఫిబ్రవరి 14పల్లె వెలుగు నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు కానాలకు సంబంధించిన ప్రజలు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని కలవడానికి వచ్చిన వెంటనే వారి విషయం తెలుసుకున్న మంత్రి ఫరూక్ వెంటనే వారి దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారి ఇళ్ల స్థలాలు సమస్య చెప్పగా విని ఎవరైతే నిజమైన అర్హులైన లబ్ధిదారులు ఉన్నారో వారికి తప్పకుండా స్థలాన్ని కేటాయించి ఇల్లు కూడా నిర్మిస్తానని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు . సోషల్ మీడియాలో కొన్ని ఫేక్ వార్తలు వస్తున్నాయని వాటిని నమ్మవద్దని ప్రజలకు తెలియజేశారు . కానాల ప్రజలకు హామీ ఇవ్వడంతో హర్షద్వానాలతో మంత్రి ఫరూక్ కి కానాల ప్రజలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.



# శ్రీ వాసవి హైస్కూల్ 15 వ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్

నంద్యాల ప్రతినిధి :-ఫిబ్రవరి 14 పల్లె వెలుగు నంద్యాల స్థానిక నూనెపల్లె లో ఉన్న శ్రీ వాసవి హైస్కూల్ 15వ వార్షికోత్సవం స్కూల్ అధినేత వాసవి దస్తగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , రామకృష? విద్యా సంస్థల అధినేత శ్రీ రామకృషా? రెడ్డి , మునిషిఫల్ చైర్ పర్సన్ శ్రీమతి మాబున్నిసా , రిటైర్డ్ మెడికల్ సూపరిండేంట్ శ్రీ బాబన్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ, వాసవి స్కూల్ నిర్మించి 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మొదటగా కరస్పాండెంట్ దస్తగిరి కి వారి బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే విద్యార్థులు ఒత్తిడికి లోన్ కాకుండా విద్యనభ్యసించాలన్నారు .. విద్యార్థులు బాగా చదివి స్కూల్ కి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం చిన్నారులు భరత మాత, ఝాన్సీ రాణి, అల్లూరి సీతారామరాజు, దుర్యోధన ఏకపాత్రలు అందరినీ ఆకట్టుకున్నాయి. పెళ్లికూతురుని అత్త వారింటికి పంపే ఘట్టాన్ని గేయనాటిను స్వయంగా కరస్పాండెంట్ శ్రీ వాసవి దస్తగిరి పాడగా అందరూ కంట తడి పెట్టడం జరిగింది. విద్యార్థుల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు . ముఖ్య అతిథులను వాసవి స్కూల్ బృందం సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ కరస్పాండెంట్ , విద్యార్థుల తల్లిదండ్రులు , స్కూల్ అధ్యాపక బృందం పాల్గొనటం జరిగింది.



# కానాలలో పేదల ఇళ్లను లాక్కునేందుకు కూటమి నేతల దౌర్జన్యం.. న్యాయం చేయాలంటూ రోడ్డెక్కిన బాధితులు

నంద్యాల ప్రతినిధి:- ఫిబ్రవరి 14 పల్లె వెలుగు అర్హులైన పేదలకు ఆనాటి ప్రభుత్వాలు ఇళ్ల స్థలాలను కేటాయించడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్లు, జగనన్న కాలనీలో దాదాపుగా 650 మంది అర్హులైన లబ్ధిదారులకు 1.5సెంట్ల ఇళ్ల స్థాలాలను కేటాయించడం జరిగింది.అయితే లబ్ధిదారులు చాలీచాలని జీవితంతో కుటుంబాన్ని పోషించుకుంటూ ఆర్థిక పరిస్థితి మెరుగైన పరిస్థితిలో ఇళ్ల నిర్మాణాలను చేపట్టేందుకు ఉండగా కూటమి ప్రభుత్వంలో టీడీపీ నేతలు తమకు కేటాయించిన స్థలాలను కాజేసేందుకు పన్నాగం పన్ని ఇళ్ల స్థలాలను ఖాళీ చేయాలని, లేకపోతే కూలగొడతామని దౌర్జన్యానికి దిగారంటూ గురువారం కానాల గ్రామంలోని లబ్ధిదారుల కుటుంబాలు వందలాదిగా రోడ్డునెక్కారు. తమకు కేటాయించిన స్థలాలను లాక్కోవద్దని, తమకు కేటాయించిన వాటిని తమకే ఉండేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఇళ్ల నిర్మాణానికి ఆర్థికంగా ప్రభుత్వం సాయం అందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ను బాధితులు కలవడం జరిగింది. %= ఒదీ% గెస్ట్ హౌస్ దగ్గర కార్లో వెళుతున్న న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ను బాధితులు అడ్డు కోవడంతో తమ కార్యాలయానికి రావాలని కోరగా అక్కడికి పెద్ద ఎత్తున్న తరలి వెళ్లి వెళ్లడంతో అక్కడ ఉన్న కొందరు టిడిపి నాయకులు పోలీసులు లోపలికి అనుమతించకపోవడంతో మహిళలందరూ రోడ్డుపైనే బయటాయించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. చాలాసేపు తర్వాత మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ బాధితులతో మాట్లాడడం జరిగింది. సంవత్సరం కాలంలోనే కూటమి ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాలను గుంజుకోవడానికి దుర్మార్గమైన చర్యలను చేస్తుండటాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల వద్ద ఎటువంటి మౌలిక సదుపాయాల కల్పించలేక పోగా ఇచ్చిన స్థలాలపై కన్నేయడం దారుణం అని గ్రామస్తులు అంటున్నారు...



# మన సమాజంలో కుటుంబం, సంబంధాలు

మంత్రాలయం ఫిబ్రవరి13 పల్లె వెలుగు మన సమాజంలో కుటుంబం మరియు మద్దతు నెట్‌వర్క్‌లు ముఖ్యమైనవి. అయితే, కొంతమంది మహిళలు జీవితంలో వివిధ కారణాల వల్ల ఒంటరిగా జీవించాల్సి రావచ్చు. ఒంటరిగా జీవించడం మీకు స్వేఛను ఇస్తుంది, కానీ అదే సమయంలో అది అనేక సవాళ్లను కూడా కలిగిస్తుంది.

**మానసిక ఇబ్బందులు** ఒంటరిగా జీవించడం వల్ల మానసిక స్థితిని ప్రభావితం చేసే ఒంటరితనం యొక్క భావాలు ఏర్పడతాయి. మీరు జీవిత కష్టాలను ఎవరితోనూ పంచుకోలేకపోతే, మీ ఒత్తిడి మరియు కోరికలు పెరుగుతాయి. ముఖ్యంగా మనం వయసు పెరిగే కొద్దీ, సామాజిక సంబంధాలు కోల్పోవడం వల్ల మనం ఖాళీగా ఉన్నట్లు అనిపిస్తుంది. భద్రత మరియు సామాజిక సవాళ్లు ఒక స్త్రీ ఒంటరిగా నివసిస్తున్నప్పుడు, భద్రత ఒక ప్రధాన సమస్యగా ఉంటుంది. మీరు సమాజం నుండి వ్యతిరేకత, విమర్శలు మరియు అపోహలు వంటి సవాళ్లను ఎదుర్కోవలసి రావచ్చు. రాత్రిపూట ప్రయాణించడానికి వ్యక్తిగత నిర?యాలు తీసుకోవడంలో ఆత్మవిశ్వాసం అవసరం.

**రోజువారీ జీవితంలో సవాళ్లు** ఒంటరిగా నివసిస్తున్నప్పుడు, మీరు మీ అవసరాలన్నింటినీ విడివిడిగా నిర్వహించు కోవాలి. పని, ఇంటి పని, వంట, ఖర్చుల నిర్వహణ మొదలైనవన్నీ చాలా సమయం మరియు శక్తిని తీసుకుంటాయి. వ ృద్ధాప్యం తర్వాత ఆరోగ్యం క్షీణించినప్పుడు, మద్దతు లేకుండా పరిస్థితి కష్టంగా మారుతుంది. ఆరోగ్యం మరియు వైద్య సహాయం వయసు పెరిగే కొద్దీ వైద్య సంరక్షణ మరింత అవసరం అవుతుంది. ఒంటరిగా ఉండటం వల్ల సరైన వైద్య సంరక్షణ పొందడం కష్ట అవుతుంది. మీఆరోగ్యం క్షీణించినట్లయితే, మీరు తక్షణ సహాయం పొందలేకపోవచ్చు.

**సంబంధాలు మరియు సామాజిక మద్దతు** ఒంటరిగా జీవిస్తున్న స్త్రీకి ఆమె బంధువులు మరియు స్నేహితులు గట్టి మద్దతుగా ఉంటేనే జీవితం ప్రశాంతంగా ఉంటుంది. సామాజిక సంబంధాలు బలోపేతం కాకపోతే ఒంటరితనం యొక్క భావాలు పెరుగుతాయి. ఒంటరిగా జీవించడాన్ని ఎదుర్కోవడానికి కొన్ని మార్గాలు నమ్మకమైన స్నేహితులు మరియు బంధువులతో సన్నిహితంగా ఉండండి. శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వండి. ఆర్థికంగా ప్రణాళిక వేసుకోండి మరియు భవిష్యత్తు కోసం ఆర్థికంగా సురక్షితంగా ఉండటానికి మార్గాలను ఏర్పాటు చేసుకోండి. సామాజిక క్లబ్‌లు, మహిళా సహాయ బ ృందాలు మొదలైన వాటిలో చేరండి మరియు సంబంధాలను పెంచుకోండి. ఒంటరిగా నివసించే మహిళలకు మద్దతు ఇచ్చే కమ్యూనిటీ సంస్థల గురించి తెలుసుకోండి. ఒంటరిగా జీవించడం అనేది ఒక ఎంపిక లేదా ఒక పరిస్థితి కావచ్చు. ఏపరిస్థితిలోనైనా నమ్మకంగా, ద ృఢ సంకల్పంతో, సురక్షితమైన జీవితాన్ని గడపడానికి మనం క ృషి చేయాలి

# కర్ణుని దురద ృష్టం ఎందుకు ఎక్కువ?



మంత్రాలయంఫిబ్రవరి13 పల్లె వెలుగు ప్రతినిధి)కరు?ని తన జన్మనే శాపంగా మారింది. కుంతిదేవి, దుర్వాస మహర్షి వర ప్రభావంతో సూర్యభగవానుని క ృపతో కరు?ని జన్మనిచ్చింది. కానీ అవివాహిత తల్లి అనే భయంతో గంగానదిలో వదిలేసింది. తనఅసలు తల్లిదండ్రులెవరో తెలియక, సామాన్య రథసారథి కుమారుడిగా పెరిగాడు. క్షత్రియుడైనప్పటికీ, రథసారథి కుమారుడిగా త్రివిక్రమించ బడటం, కౌరవులు, పాండవులు రాజవంశీకులు, కానీ కరు?డు సామాన్యుడిగా అనిపించ బడ్డాడు.గురువు ద్రోణాచార్యుడు బ్రాహ్మణ, క్షత్రియ వర్గానికి మాత్రమే విద్యాబోధన చేశాడు. అందువల్ల, అతను పరశురాముని వద్ద శిక్షణ పొందాల్సి వచ్చింది, కానీ అచంచలమైన భక్తితో దక్కించిన విద్యను, రథసారథి పుత్రుడివి అని తెలుసుకున్న పరశురాముడు శపించాడు. ద్రౌపదిని వివాహం చేసుకోవడానికి అవకాశం లేకపోవడం. ద్రౌపది స్వయంవరంలో రాజవంశీకులకే మాత్రమే హక్కు అనే నిబంధన పెట్టారు. కరు?డు కూడా రాజవంశీకుడే అయినా, అతనికి తెలియని తన అసలైన జన్మ రహస్యాన్ని ఎవ్వరూ అంగీకరించలేదు. రథసారథిపుత్రుడికి నేను పెండ్లి కాదనను” అని ద్రౌపది అపహాస్యం చేసింది.అతనికి తెలిసినంతవరకు తన తల్లి ఎవరో తెలియకపోవడం. అతను దుర్యోధనుడిని స్నేహితునిగా అనుకుని, కౌరవుల తరఫున నిలబడ్డాడు. కానీ చివరికి, కుంతి తన తల్లి అని యుద్ధానికి ముందు మాత్రమే తెలిసింది, అప్పటికే ఆలస్యం. ఇంద్రునిచే మోసపోవడం. అతనికి రక్షణగా కవచ కుండలాలు ఉండగా, ఇంద్రుడు బ్రాహ్మణ రూపంలో వచ్చి వాటిని భిక్షగా తీసుకున్నాడు. ఇది అతని రక్షణను తగ్గించింది, చివరికి అర్జునుడితో సమరంలో ప్రాణాలు కోల్పోవడానికి కారణమైంది. యుద్ధంలో కూడా దురద ృష్టం. క ృష?డు అర్జునుడికి సహాయంగా ఉండగా, కరు?డికి ఎవరూ సహాయపడలేదు. చివరి సమరంలో రథం భూమిలోకి కూరుకుపోయింది, అదే సమయంలో అర్జునుడు, క ృష?ని సూచనతో, నిబంధనలు అతిక్రమించి అతనిని వధించాడు. ముగింపు కరు?డు గొప్ప వీరుడైనప్పటికీ, జన్మ నుంచి మరణం వరకు దురద ృష్టం వెంటాడింది. న్యాయం కోసం పాండవులకు సహాయపడే అవకాశం ఉన్నప్పటికీ, అతని విధి, అహంకారం, నిబద్ధత అతన్ని అతని జీవితాన్ని దురద ృష్టవంతంగా మార్చాయి. అందుకే, కరు?డు మహాభారతంలో అత్యంత దురద ృష్టవంతుడు” అని చాలా మంది భావిస్తారు

# రహిమాన్ పురం లో రైతు సంఘం సమావేశం.





## రైతులకు అన్నదాత సుఖీభవ పథకం 20 వేలు వెంటనే ఇవ్వాలి. గూటుపల్లె చెవును రిజర్వాయర్ గా నిర్మించాలి. రైతు సంఘం రహిమాన్ పురం గ్రామ కమిటీ ఎన్నిక.

బేతంచెర్ల ఫిబ్రవరి 13 పల్లె వెలుగు . ఎపి.రైతు సంఘం( ఎఐకెఎస్ ) బేతంచెర్ల మండల కార్యదర్శి పి.రామ మోహన్ ఆధ్వర్యంలో బేతంచెర్ల మండలం రహిమాన్ పురం గ్రామంలో రైతులతో సమావేశం గురువారం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు.దళారీ వ్యవస్థను రద్దు చేసి, రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులు పండించిన పంటలను గిట్టు బాటు ధరలతో కొనుగోలు చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతుల కిచ్చిన హామీయైన,అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20 వేలురూపాయలును,ప్రతి రైతుకు, ప్రతి సంవత్సరం రైతు బ్యాంకు ఖాతాలో జమ చేస్తానని హామీ ఇచ్చింది. కానీ,ఇంతవరకు జమ చేయలేదన్నారు.వెంటనే జమ చేయాలన్నారు.బేతంచెర్ల మండలం పూర్తిగా వర్షాధారిత ప్రాంతం, మెట్ట ప్రాంతం అన్నారు.ఒక్క ఎకరాకూ కూడా సాగునీరు లేని మండలం బేతంచెర్ల మండలం అన్నారు.ఈ రహిమాన్ పురం గ్రామ పొలాలకు,అతి సమీపంలో ఉన్న గూటు పల్లె చెరువును రిజర్వాయర్ గా చేస్తే మండలం లోని 14 గ్రామాల రైతులు తమ పొలాలలో వేసుకున్న బోరు బావులకు భూ గర్భజలాలు పెరుగుతాయన్నారు. తద్వారా పంటలు ఎండిపోకుండా కాపాడుకోవచ్చున్నారు. ఒక్క ఎకరాకు కూడా సాగు నీరు లేని బేతంచెర్ల మండలం లోని గూటుపల్లె చెరువును ఎత్తిపోతల ద్వారా హంద్రీ నీవా కాలువ నీటితో నింపి,రిజర్వాయర్ గా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అందు కొరకై రైతులందరూ ఐక్యమై, గూటుపల్లె చెరువు ను రిజర్వాయర్ గా చేయాలని,రైతాంగ సమస్యలపై రైతులందరూ కలిసి పోరాడి సాధించుకోవాలన్నారు. అనంతరం రహిమాన్ పురం గ్రామ రైతు సంఘం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి.రామేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షులుగా వై.సోమన్న,బి.రామాంజనేయులు, కార్యదర్శిగా ఎం.రామలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా ఇ.లక్ష్మన్న, ఎస్. రామాంజనేయులు కమిటి సభ్యులుగా రాజు, పెద్ద వెంకటేశ్వర్లు మద్దిలేటీ స్వామి ఎన్నుకున్నారు.

# ఏలూరుజిల్లాలో మనిషికి బర్డ్ ఫ్లూ అంటూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం


**- అవాస్తవాలతో అలజడి స ృష్టించవద్దు..**
**కోళ్ల నమూనాలను ల్యాబ్ కు పంపిన ఏలూరు జిల్లా అధికారులు - బర్డ్ ఫ్లూ పాజిటివ్ గా ల్యాబ్ నిర్ధారణ..**
**పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో 9966779943 నెంబర్ తో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు..**
**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**



ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి,13 పల్లె వెలుగు జిల్లాలో ఒక వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకిందని అంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సరైన నిర్ధారణ లేకుండా అసత్య ప్రచారాలతో ప్రజల్లో అలజడి స ృష్టించవద్దని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలియజేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో బర్డ్ ఫ్లూ సంబంధిత అంశంపై జిల్లాలో తీసుకున్న చర్యలను కలెక్టర్ పాత్రికేయులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉంగుటూరు మండలం బాదంపూడిలో ఒక ఫౌల్ట్రీలో కోళ్లు చనిపోతున్నాయని ఫిర్యాదు అందగానే పశు సంవర్ధకశాఖ అధికారులను అప్రమత్తం చేసి మ ృతిచెందిన కోళ్ల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపడం జరిగిందన్నారు. వాటిని వ్యాధి నిర్ధారణకోసం భోపాల్ లో ఉన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ కు పంపడం జరిగిందని, పిమ్మట బుధవారం సాయంత్రం సంబంధిత నివేదిక రావడం జరిగిందన్నారు. అందులో బర్డ్ ఫ్లూ పాజిటీవ్ గా నిర్ధారణ అయిందన్నారు. ఆ మేరకు వెంటనే ఎస్ఓపిని అమలు చేయడం లో భాగంగా జిల్లాలోని అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి అప్రమత్తం చేశామన్నారు. ఎక్కడైనా పౌల్ట్రీ ఫారాల్లో కోళ్లు మ ృత్యువాత పడుతూ ఉంటే వెంటనే పశు సంవర్ధక శాఖ అధికారులకు తెలియచేయాలంటూ 9966779943 టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన 24/7 కమాండ్ కంట్రోల్ సెంటర్ ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఏదైతే బాదంపూడి లోని పౌల్ట్రీ ఫారంలో కోళ్లల్లో బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయిందో అక్కడి నుంచి కిలో మీటరు మేర ఇనెక్టేడ్ జోన్ గా పరిగణించడం జరిగిందన్నారు. 10 కిలోమీటర్ల వరకు సర్వేలైన్స్ జోన్ గా పరిగణించడమైనదన్నారు. ఇనెక్టేడ్ జోన్ లో ఉన్న కోళ్లఫారంలోని కోళ్లను పూర్తిగా కల్లింగ్ చేసి ఖననం చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. కల్లింగ్ కార్యక్రమం నిర్వహణకు ఏర్పాటు చేశామన్నారు. ఒకొక్క టీం లో 5గురు సభ్యులతో కూడిన 20 రాపిడ్ రెస్పాన్స్ టీం లను ఏర్పాటు చేశామన్నారు. వీరికి అవసరమైన పిపి కిట్లు, తదితరాలు సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా బర్డ్ ఫ్లూ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా ప్రజలకు వివరించేలాగా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు. అదే విధంగా 10 కిలోమీటర్ల పరిధిలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఎవరికైనా వైరస్ లక్షణాలు కనిపిస్తే వారికి యాంటీవైరస్ మందులు అందించేందుకు సిద్ధం చేశామన్నారు. ఇంతవరకు దేశంలో ఎక్కడా ఏఒక్క మనిషికి బర్డ్ ఫ్లూ సోకిందన్న దాఖలాలు లేవని ఆమె స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలో వ్యక్తికి బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయింది అంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సరైన నిర్ధారణ లేకుండా ఎవరైనా అసత్య ప్రచారాలతో ప్రజల్లో అలజడి స ృష్టించవద్దని హితవు పలికారు. బాగా ఉడకపెట్టిన గుడ్లు, మాసంతో హానిలేదని ఇప్పటి వరకు మనుషులకు బర్డ్ ఫ్లూ వచ్చిన దాఖలాలు లేవన్నారు. జిల్లాలో అటవీశాఖ అధికారులను కూడా అప్రమత్తం చేశామన్నారు. సమావేశంలో పశుసంవర్ధకశాఖ జెడి డా. టి. గోవిందరాజు, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ పాల్గొన్నారు.



# ఈ సంఘటన గురించి చాలా మంది భారతీయులు విని కూడా ఉండరు.




మంత్రాలయం ఫిబ్రవరి13 పల్లె వెలుగు ఇది 1999లో అప్పటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య బస్సు సర్వీసును ప్రారంభించిన అప్పుడు జరిగింది.అమ ృత్‌సర్-లాహెూర్ బస్సు సర్వీసు ప్రారంభోత్సవం సందర్భంగా, ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి స్వయంగా బస్సు ఎక్కి లాహెూర్‌కు ప్రయాణించారు. ఆయనకు పాకిస్తాన్‌లో ఘన స్వాగతం లభించింది. ఈసమయంలో, ఆయన గవర్నర్ సభలో కూడా ఒక అదుతేమైన ప్రసంగం చేసి, పాకిస్తాన్‌ను మందలించారు, మీరు పొరుగువారిని కాదు, స్నేహితులను మార్చచ్చు ప్రసంగం తర్వాత, ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ (మహిళ) ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిని ప్రశ్నలు అడగడం ద్వారా కాశ్మీర్ సమస్యను తెలివిగా లేవనెత్తారు. ఆజర్నలిస్ట్ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిని మీరు ఇంతవరకు ఎందుకు వివాహం చేసుకోలేదు?' అని అడిగారు, ఆమె ఇంకా ఇలా చెప్పింది- 'నేను మిమ్మల్ని వివాహం చేసుకోవాలని అనుకుంటున్నాను, కానీ నా ముహ్ దిఖాయిలో (కన్యా శుల్కం)గా నాకు కాశ్మీర్ ఇవ్వాలనే షరతు .జర్నలిస్ట్ మాట విన్న తర్వాత అటల్ జీ నవ్వి, "నేను సిద్ధంగాఉన్నాను, కానీ నాకు మొత్తం పాకిస్తాన్ కట్నం కావాలి" అని జవాబు ఇచ్చారు. ముహ్ దిఖాయి వేడుక ప్రాథమికంగా నూతన వధువును కుటుంబ సభ్యులు, బంధువులు మరియు సన్నిహిత స్నేహితులకు పరిచయం చేసే ఒక ఆచారం. ఈ వేడుకలో, ప్రతి సభ్యుడు నూతన వధువుకు బహుమతులు మరియు ఆశీర్వాదాలను అందిస్తారు. )

# ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షమీం బేగం రాజీనామా



డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 13 సిపిఐ పార్టీ ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ మహిళా సమైక్య నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షమీం బేగం రాజీనామా చేసినట్లు తెలిపారు. మహిళలకు సరియైన రక్షణ, భద్రత,భరోసా లేకుండా పోయిందని సీపీఐ పార్టీ యొక్క విధి విధానాలు గాలికి వదిలి కొంతమంది జిల్లా నాయకులు ప్రజలను అడ్డం పెట్టుకొని వారి యొక్క సొంత ఆస్తులను ఆదా యాలను సమకూర్చుకునే పనిలో నిమగ్నమయ్యారని ఏమిటని ప్రశ్నిస్తే పై స్థాయి నాయకులకు అబద్ధాలను చెప్పి ప్రశ్నించే వారిని తొలగించే పనిలో ఉండేటట్లు మారారని వారి యొక్క ప్రవర్తన శైలితో పార్టీ నష్టపోతున్నదికావున ఇలాంటివి నచ్చక రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రేమించే తండ్రి, ఉన్నంతకాలం ఏ కూతురు అయినా ధనవంతురాలే



మంత్రాలయం ఫిబ్రవరి13 పల్లె వెలుగు ప్రతినిధి)అనుకోకుండా తన ఇంటికి వచ్చిన తండ్రిని చూసి కూతురు ఎంత సంతోషించిందో అంత ఖంగారు పడింది! దూరం నుంచి వచ్చిన తండ్రి భోజనం చెయ్యకుండా ఎలా వెళతాడు .కానీ ఇంట్లో బియ్యంలేవు, డబ్బాలోంచి వూడ్చి వూడ్చి తీస్తే సోలెడు కూడా లేవు,తన అడుగంటిన సంసారం కన్నతండ్రి కంట పడక తప్పేట్టు లేదు! కూతురి ఆందోళన తండ్రి గమనించి. ఏదో పనున్నట్టు వంటింట్లోకి వెళ్ళి అన్ని డబ్బాలూ మూతలు తీసి చూశాడు. బాధతోఆయన మనసు క ృంగిపోయింది.ఎంత గారంగా పెంచాడు పిల్లని, అల్లుడు నిక్షేపం లాంటి ఉద్యోగం మానేసివ్యాపారంలోకి దిగి నష్టాల పాలయి సంసారం ఈస్థితికి తెచ్చాడు! ఇప్పుడే వస్తా తల్లీ అని బైటకి వెళ్ళాడు, తండ్రి వచ్చాక ఏం సంజాయిషీలు చెప్పు కోవాలా అని కూతురు దిగులుగా ఆలోచిస్తోంది. ఇక్కడే అబ్బీ ఆపు రిక్షా దిగిన నాన్న సామానంతా ఇంట్లోకి చేర్పించాడు బియ్యం బస్తా తో సహా!ఏమీ అనలేక కూతురు గుడ్లనీళ్ళు కుక్కుకుంది ఊరుకో తల్లీ , ఓర్పుగా ఉండు , నీకూ మంచి రోజులొస్తాయని ఓదార్చాడు. ఆయన అన్నట్టే జరిగింది, మంచి రోజులు వచ్చాయ్! కూతురి ఇంటినిండా దేనికీ లోటు లేకుండా ఓ మూల బియ్యం బస్తాలూ, వంటింట్లో నిండుగా సరుకులు కన్న తండ్రి హ ృదయం, కడుపూ రెండూ నిండిపోయాయి, అయినా కూతురి త ృప్తి కోసం నాలుగు మెతుకులు తిని లేచాడు వెళ్ళేటప్పుడు నాలుగు వందలు చేతిలో పెడుతోంటే ఎందుకు నాన్నా , ఇప్పుడు మా పరిస్తితి బాగానే వుంది అంది మొహమాటంగా బాగాలేదని కాదమ్మా నాసంత ృప్తికోసం ఇస్తున్నా పండక్కి చీర కొనుక్కో అన్నాడు. చెమ్మగిల్లిన కళ్ళు కూతురు చూడకుండా కండువాతో తుడుచుకుంటూ ప్రేమించే తండ్రి, ఉన్నంతకాలం ఏ కూతురు అయినా ధనవంతురాలే

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలి..

## తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభధ్రుల నియోజవకర్గ ఎన్నికల పరిశీలకురాలు కె. సునీత



ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి,13: పల్లె వెలుగు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలుచేయాలని తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభధ్రుల నియోజవకర్గ ఎన్నికల పరిశీలకురాలు కె. సునీత సంబంధిత అధికారులను ఆదే శించారు. గురువారం తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా పట్టభధ్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికపై ఏలూరు కలెక్టరేట్ వి.సి. హాలునుంచి ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, తదితరులతో ఎన్నికల పరిశీలకురాలు కె. సునీత సమీక్షించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.పీ.ఎస్.కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో పట్టభధ్రుల నియోజవకర్గ పరిధిలో 3,14,984 మంది ఓటర్లు ఉన్నారని, దానికి సంబంధించి 456 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలకు 70 జోన్లు ఏర్పాటు చేయగా అందుకు సంబంధించి 70 జోనల్ అధికారులను, 95 మంది రూట్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాల న్నారు. ఎంసిసి ఖచ్చితంగా అమలు చేయాలన్నారు.పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించు కోవాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిం చాలన్నారు. జిల్లా, డివిజనల్ స్థాయిలో కంట్రోల్ రూం లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు పటిష్టంగా ఉండాలన్నారు. ఏలూరులో కౌంటింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ అనంతరం పకడ్బందీ ఏర్పాట్లతో, పటిష్ట బంధోబస్తుతో ఏలూరులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం కి చేర్చాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటికే పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లకు మొదటి విడత పోలింగ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. సమావేశంలో ఆయా జిల్లా ల నుండి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు,సంబంధిత అధికారులు ఈ వీడియో కానారేన్స్ లో పాల్గొ నగా ఏలూరు నుంచి సహాయ రిటర్నింగ్ అధికారి వి. విశ్వేశ్వరరావు, జెడ్పి సిఇఓ కె. సుబ్బా రావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, పలువురు నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో 2024-25 రబీ పంట ధాన్యం సేకరణకు ముందస్తు చర్యలు





## సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా జాయింట్ కలెక్టర్ పి.దాత్రిరెడ్డి

ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి 13: పల్లె వెలుగు రాబోవు 2024-25 రబీ పంట కాలములో ధాన్యం కొనుగోలుకు సంభందించి ధాన్యం పండించు రైతుల యొక్క ఖచ్చిత వివరములు పూర్తి పారదర్శకముగా పంట నమోదు చేసి, ఈ కెవైసి కూడా త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో 2024-25 రబీ ధాన్యం సేకరణకు ముందస్తు ప్రణాళిక అమలు లో భాగముగా జిల్లా పౌర సరఫరాల మేనేజర్, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా అగ్రిట్రేడ్ మార్కెటింగ్ అధికారి జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్, తూనికలు మరియు కొలతల సహాయ కంట్రోలర్ జిల్లా కోపరేటివ్ అధికారి, దాన్యం కొనుగోలు సహాయ ఏజన్సీల జిల్లా అధికారులు మరియు రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు,అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వ్యవసాయ శాఖ వారిచే నమోదు చేయబడిన ఆ పంట ఆధారముగా మాత్రమే జరుగునని కావున, జిల్లాలో వరి సాగు చేయుచున్న రైతు పేరును కౌలు రైతుల యెక్క పేర్లను కూడా ఖచ్చితముగా నమోదు చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించుటకు కావలసిన గోనే సంచులను రైస్ మిల్లర్లు ముందస్తుగానే పరిశీలించి మంచి స్థితిలో గల గోనే సంచులను ముందుగానే జిల్లా కోపరేటివ్ అధికారి వారు నిర్దేశించిన గోడౌన్లలో ఉంచేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.ధాన్యం యొక్క నాణ్యత ప్రమాణాలపై , ప్రభుత్వం రైతులకు కల్పించు సౌకర్యములపై అనగా చెల్లించు ఖర్చు వంటి విషయములను రైతులకు గ్రామసభల ద్వారా పూర్తి అవగాహన కల్పించాలని, కరపత్రములు/ బ్యానర్లు ద్వారా కూడా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ వి శ్రీలక్ష్మి, డీఎస్ఓ ఆర్ ఎస్ ఎస్ రాజు, డిసివో శ్రీనివాస్, అర్టీ వో మదాని,వివిధ శాఖల అధికారులు,రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ లబ్ధిదారులు వెంటనే రైతు సేవ కేంద్రం లో విశిష్ట సంఖ్య (యూనిక్ ఐడి )కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి.



బేతంచెర్ల ఫిబ్రవరి 13 పల్లె వెలుగు . పీఎం కిసాన్ లబ్ధిదారులు తదుపరి విడత లబ్ది పొందాలంటే వెంటనే రైతు సేవ కేంద్రాల్లో విశిష్ట సంఖ్య (యూనిక్ ఐడి ) కోసం అగ్రికల్చర్ అసిస్టెంట్ దగ్గర రైతులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలనిబేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ కోరడమైనది. ఈ విశిష్ట సంఖ్య (యూనిక్ ఐడి ) ఉంటేనే,పీఎం కిసాన్ లబ్ది వస్తుందని తెలియజేశారు. పీఎం కిసాన్ కే కాకుండా వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ మరియు పథకాలు పొందాలంటే ఈ విశిష్ట సంఖ్య పొందాలన్నారు. గురువారం బేతంచెర్ల మండలం ఆర్. కొత్తపల్లె గ్రామం లో అగ్రికల్చర్ అసిస్టెంట్ రవితేజ మరియు ఎంపీఈవో రేఖ రైతులకు విశిష్ట సంఖ్య (యూనిక్ ఐడి ) కోసం రిజిస్ట్రేషన్ చేశారని మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఈవిశిష్ట సంఖ్య యూనిక్ ఐడి ని చేయించుకోవాలని ఏవో కిరణ్ కుమార్ తెలిపారు.



## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని ఘనంగా సత్కరించిన ఇస్తేమా కమిటీ సభ్యులు



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 13. పల్లె వెలుగు )జనవరి7,8,9వ తేదీల్లో జరిగిన ఆత్మకూరు ఇస్తేమా నిర్వహణకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు , మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో ప్రభుత్వం నుంచి రూ. 2 కోట్లు మంజూరు చేయించి, అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఇస్తేమాను విజయవంతం అయ్యేందుకు అన్ని విధాలుగా సహకరించినందుకు కృతజ్ఞతలు ఇస్తేమా కమిటీ సభ్యులు నూర్ బేగ్, రజాక్, ఇంజనీర్ ఇషాక్, షాలి పహిల్వాన్, మరియు మత పెద్దలు చాబోలు ఇలియాజ్, సామిల్ గఫార్, మహబూబ్ జైలాన్,మీర్ మూర్తుజా , ముత్తు, లియాఖట్ అలీ,మూర్తుజా బేగ్, అనస్,మునీర్, వాహిద్ బేగ్, తదితరులు తెలిపారు. ఇస్తేమా దిగ్విజయంగా పూర్తి కావడానికి విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులను, సిబ్బం దిని, ఇస్తే మా కమిటీ సభ్యులను మంత్రి ఎన్ఎండి ఫరూక్ అభినందించారు.



## కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 13. పల్లె వెలుగు ):నంద్యాల రామక ృష? డిగ్రీ కళాశాల నందు గురువారం లింక్డ్ ఇన్ కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా ఫేస్ ప్రెప్ చెన్నై?ప్రతినిధి దీప్తి , లిథియా మరియు కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు లింక్డ్ ఇన్ కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు లిథియ మరియు దీప్తి వాటి ఉపయోగాలు ,ప్రాముఖ్యతలను తెలిపారు.లింక్డ్ ఇన్ ఒక వ ృత్తిపరమైన సామాజిక వేదిక. ఉద్యోగ సమాచారం, వ ృత్తిపరమైన, వ్యాపార వార్తలు ఎక్కువగా ఉంటాయి.ఇంటి నుంచి పనిచేసే ఉద్యోగ అవకాశాలు వెదుకుతున్న వారి కోసం మైక్రోసాఫ్ట్ యాజమాన్యంలోని లింక్డ్ఇన్ ప్రత్యేకమైన రిమోట్, హైబ్రిడ్, ఆన్సైట్ సెర్చ్ ఫిల్టర్స్ ప్రవేశపెట్టింది. లింక్డ్ఇన్లో జాబ్ సెర్చ్ ఉపయోగించినప్పుడు లేదా ఒపెన్ టూ వర్క్ ఫీచర్ ఉపయోగించేటప్పుడు ఈ సెర్చ్ ఫిల్టర్స్ అందుబాటులో ఉంటాయి. ఇంటి నుంచి పనిచేసే ఉద్యోగ అవకాశాలు వెదుకుతున్న వారి కోసం మైక్రోసాఫ్ట్ (మైక్రోసాఫ్ట్) యాజమాన్యంలోని లింక్డ్ ఇన్ ప్రత్యేకమైన రిమోట్, హైబ్రిడ్, ఆన్సైట్ సెర్చ్ ఫిల్టర్స్ ప్రవేశపెట్టింది. లింక్డ్ఇన్లో జాబ్ సెర్చ్ ఉపయోగించినప్పుడు లేదా ఒపెన్ టూ వర్క్ (ఓపెన్ వర్క్ ) ఫీచర్ ఉపయోగించేటప్పుడు ఈ సెర్చ్ ఫిల్టర్స్ (సెర్చ్ ఫిల్టర్) అందుబాటులో ఉంటాయి. ఎలాంటి ఉద్యోగాన్ని అభ్యర్థి కోరుకుంటున్నారనే విషయాన్ని ఈ ఫిల్టర్ల ఎంపిక రిక్రూటర్లకు తెలియజేస్తుంది. కంపెనీ పేజీల కోసం కూడా ఇలాంటి ఫిల్టర్ ప్రవేశపెట్టారు. వ్యాక్సిన్, ఆఫీసుకు తిరిగి వచ్చే విధానాలను అది తెలియజేస్తుంది. ఇటువంటి ఎన్నో ఉపయోగకరమైన విషయాలను అన్నింటిని విద్యార్థులకు ఎంతో చక్కగా తెలియజేశారు. అలాగే దీప్తి వీటి గురించి విద్యార్థులకు తెలియజేసి, వారే విద్యార్థులు అందరికీ లింక్డ్ ఇన్ యాప్ ఇన్స్టాల్ చేసి,అందులో రిజిస్ట్రేషన్ చేపించారు,దీని వల్ల జాబ్ అవకాశాలు సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు.చివరగా ముఖ్య అతిథిగా చెన్నై నుంచి విచ్చేసిన లిథియ మరియు దీప్తి ను సన్మానించి ఈ కార్యక్రమాన్ని ముగించారు.



## పారిశుధ్య కార్మికులకు జీతాలు సకాలంలో చెల్లించాలి బహుజన స్టూడెంట్ ఫెడరేషన్



ప్యాపిలి, ఫిబ్రవరి 13.పల్లె వెలుగు : గ్రామీణ ప్రాంతాలలో పాకి పని చేస్తున్నటువంటి కార్మికులకు నెలనెలా జీతాలు సక్రమంగా చెల్లించాలని గురువారం మండల పరిషత్ అభివ ృద్ధి అధికారికి బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందరరేగా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకోట విజయభాస్కర్ మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో పాకి పని చేస్తున్నటువంటి కార్మికులకు నెలనెలా జీతాలు సక్రమంగా చెల్లించాలని,గ్రామాలలోని మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో ఎంతగానో తోడ్పడుతున్నారని,అలాంటి కార్మికులకు నెల నెలా జీతాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని అన్నారు.వెంగళంపల్లి గ్రామంలో సంవత్సరం పాటు పనిచేస్తే కేవలం రెండు మూడు నెలలకు మాత్రమే జీతాలు ఇస్తూ మిగతా నెలలకు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి పంచాయతీ సెక్రెటరీ సుబ్బమ్మ పై శాఖా పరమైన చర్యలు తీసుకుని, విచారణ చేసి ఆమెను విధుల నుండి తొలగించాలని ఈ సందరరేగా డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రతి గ్రామంలో ఉండే కార్మికుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రామాంజనేయులు,సుధాకర్ సురేష్ లు పాల్గొన్నారు.

# తణుకు మండలం వేల్పూరు జి.కృష్ణ నందం పౌల్ట్రీస్ ను స్వయంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..





**.కోళ్ళ షెడ్యూల్లోకి స్వయంగా వెళ్లి పరిశీలించిన జిల్లా కలెక్టర్..**

**వైరస్ సోకిన కోళ్ల పూడ్చివేత ప్రక్రియపై ఆరా చేసిన జిల్లా కలెక్టర్..**

**పూడ్చివేత ప్రక్రియకు 22 ఆర్ ఆర్ టీములలో పదిమంది పశువైద్యులు, టెక్నీషియన్స్, ఇతర సిబ్బంది నియామకం..**

**శాస్త్రీయ పద్ధతిలో అత్యంత జాగ్రత్తగా పూడ్చివేత ప్రక్రియ నిర్వహించాలని ఆదేశాలు..**

**ప్రజలు ఏటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు..**

**10 కిలోమీటర్లు పరిధిలోపు కోడి మాంసం, గుడ్లు అమ్మకాలు నిషేధం**

**ఇతర ప్రాంతాల్లో బాగా ఉడికించిన కోడి మాంసం గుడ్లు నిరభ్యంతరంగా వినియోగించుకోవచ్చు**

తణుకు చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 13,పల్లె వెలుగు కోళ్ల వైరస్ సోకిన ప్రాంతాల మినహా ఇతర ప్రదేశాల్లో నిరభ్యంతరంగా బాగా ఉడికించిన కోడి మాంసం, గుడ్లను వినియోగించవచ్చని, వైరస్ కోళ్ల పూడ్చివేత ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం తణుకు మండలం వేల్పూరు గ్రామంలో జి.క ృష? నందం పౌల్ట్రీస్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోళ్ల షెడ్స్ లో ఆర్.ఆర్.టి బ ృందాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోళ్ల పూడ్చివేత పనులకు ఆరా తీశారు. ఎలా పూడ్చి పెడుతున్నారు, మీకు యాంటీవైరల్ డ్రగ్స్ ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వేల్పూరు జి క ృష? నందం పౌల్ట్రీస్ లో వున్న ఐదు షెడ్లు లో వైరస్ సోకిన కోళ్ల పూడ్చివేత పక్రియ ఆర్ ఆర్ టి బ ృందాల ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదిను కొనసాగుచున్నాయన్నారు. ఈ ప్రక్రియ నిర్వహణకు పశు వైద్యులతో కూడిన 22 రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైరస్ సోకిన కోళ్లను చంపి తవ్విన గుంటలో ఒక లేయర్ కోళ్లు ఒక లేయర్ లైమ్ ఇలా లేయర్ బై లేయర్ వేస్తూ పూర్తి శాస్త్రీయ పద్ధతిలో సోడియం క్లోరైడ్, పొటాషియం పర్మాంగనేట్ వేసి కోళ్లు పూడ్చివేత చేపట్టడం జరిగిందన్నారు. పౌల్ట్రీ లో సుమారు 20 వేల కోళ్లు వరకు ఉన్నాయన్నారు. కోళ్లు పూడ్చివేత ప్రక్రియ అనంతరం షెడ్లలో వున్న కోడి ఈకలను ఫైర్ గన్స్ ద్వారా క్లీన్ చేయడం జరుగుతుందని, అనంతరం షెడ్లను పూర్తిస్థాయిలో డిస్ఇనొక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్ఆర్ టీం లకు యాంటీ వైరల్ డ్రగ్స్ ని కూడా అందజేయడం జరిగిందని, అలాగే సమీప పట్టణ,, గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు డి ఎం అండ్ హెచ్ ఒ నుఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా ఈ విషయమై ప్రత్యేక ద ృష్టి సారించడం జరిగిందని, ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందజేయడం జరుగుచున్నదని తెలిపారు. కోడి మాంసం, గుడ్లు అసలు తినకూడదని చెప్తున్నారని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ కేంద్రం, శాస్త్రవేత్తలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించడం జరిగిందని, కోళ్లకు వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కి.మీ మినహా మీగతా ప్రాంతాల్లో బాగా ఉడికించిన కోడి మాంసం, గ్రుడ్లను నిరభ్యంతరంగా వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. అలాగే మనుషులకు వైరస్ సోకిందన్న వార్తల్లో నిజం లేదని, ఇటువంటి లక్షణాలు ఎక్కడ నమోదు కాలేదని, ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో చర్యలను చేపట్టడం జరిగిందని ఈ సందరరేగా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ తనిఖీ సందరరేలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె.మురళీక ృష?, జిల్లా ఇన్చార్జి వైద్యాఆరోగ్య శాఖ అధికారి డా.బి.భానూనాయక్, తహశీల్దారు డి.వి.యస్.యస్. అశోక్ వర్మ, యంపిడివో ఆర్.లోహిత్ జయ సాగర్, వివిధ మండలాలు పశుసంవర్ధక శాఖ అధికారులు, వైద్య నిపుణులు, టెక్నికల్ బ ృందం, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



## మద్యం దుకాణం నివాసాల మధ్య వద్దు.... స్థానికుల ధర్నా



జూపాడుబంగ్లా ఫిబ్రవరి 13 పల్లె వెలుగు మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో నివాసాల మధ్య రెండవసారి మంజూరైన మద్యం షాపును నివాస ప్రాంతాలలో ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు గురువారం కర్నూల్ గుంటూరు ప్రధాన రహదారిపై గ్రామస్తులు ధర్నా నిర్వహిం చారు.ఈ సందరరేగా స్థానికులు మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే ఒక మద్యం దుకాణం ఏర్పాటుచేశారని అయితే రెండవ దుకాణాన్ని ప్రజలు నివసించే ప్రాంతంలో కేజీ రోడ్డు సమీపంలో రెండవ దుకాణం ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు, మహిళలు తీవ్ర, ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి నెలకొంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నివాస గ ృహాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం దుకాణంను వేరే ప్రాంతంలో ఏర్పాటు చేసే విధం గా చర్యలు తీసుకోవాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. సంఘటన స్థలాన్ని స్థానిక ఎస్ ఐ. ఎస్.లక్ష్మీనారాయణ సంఘటన స్థలానికి చేరుకొని ప్రజలతో చర్చించి ధర్నాను ఇరమింప చేశారు.

## పోతిరెడ్డి సుబ్బారెడ్డి అకస్మిక మ ృతి పట్ల సిపిఐ సంతాపం.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 13 . పల్లె వెలుగు :పూర్వ ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు పోతిరెడ్డి సుబ్బారెడ్డి ఆకస్మిక మ ృతి పట్ల సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ తమ ప్రగాఢ సంతాపం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.ఈ సందరరేగా పై నాయకులు మాట్లాడుతూ సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ ఏఐఎస్ఎఫ్ ఉద్యమాలలో సహచరులుగా ఉంటూ విద్యార్థి సమస్యలపై అలుపెరుగని పోరాట చేసిన నాయకులు పోచరెడ్డి సుబ్బారెడ్డి ని చదువు అనంతరము ఆంధ్ర ప్రగతి బ్యాంకు ఎంప్లాయిస్ గా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ నాయకత్వానికి ఎన్నో సహకారాలు అందించిన నాయకుడని కొనియాడారు.

# ఉద్యోగులు సమయపాలన పాటించాలి





**విధులలో ఆలసత్వం వహిస్తే సహించేది లేదు మంత్రి సవిత**

**పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధి పై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి సవిత**

పెనుకొండ : చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 13 ,పల్లె వెలుగు అభివృద్ధి ధ్యేయంగా అధికారులు పనిచేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రి సవిత గారు.శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ లోని అండ్ బి అతిథి గృహం నందు అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు

ఈ సందర్భంగా మంత్రి సవిత గారు అధికారులకు తెలియచేస్తూ,అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సాగుతుంది.అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి పెట్టాలని, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై ఆటంకాలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని అధికార యంత్రాంగానికి సూచించిన మంత్రి సవిత గారు.నియోజకవర్గ ప్రగతి పై అధికారులతో చర్చించి. నియోజకవర్గం ను మరింత అభివృద్ధి దిశగా కృషి చెయ్యాలి అనిఉద్యోగులు సమయపాలన పాటించాలనివిధులలో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని తెలియచేసిన మంత్రి సవితగారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ విత్ డ్రా చేసుకున్న స్వామి



ఏలూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 13 పల్లె వెలుగు ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సత్తిరాజు ఎస్.వి.యు.వి.ఆర్.ఎస్. స్వామి పోటీ నుండి వైదొలిగారు. గురువారం ఏలూరు కలెక్టరేట్లో స్వామి నామినేషన్ విత్ డ్రా చేసుకున్నారు. ఎమ్మెల్సీ పోటీ నుండి వైదొలగి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా పని చేయాలని టిడిపి అధిష్టానం కోరడంతో స్వామి ఈ నిర?యం తీసుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ కోసం గత నాలుగు నెలలుగా స్వామి ఉభయ గోదావరి జిల్లాలలో విస్తృతంగా పర్యటించారు. స్వామి వృత్తిరీత్యా న్యాయవాది కావడంతో వివిధ బార్ అసోసియేషన్ల మద్దతు కూడగట్టారు. బ్రాహ్మణ సామాజిక వర్గం నుండి కూడా స్వామికి పెద్ద ఎత్తున ఆదరణ లభించింది. ఎన్నికలలో స్వామి సర్వశక్తులు కూడగట్టుకుంటున్న తరుణంలో టిడిపి నుండి ఆహ్వానం రావడంతో తెలుగుదేశం అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా స్వామి పోటీ నుండి విరమించుకున్నారు. టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, బిజెపి నాయకులు ఉపద్రష్ట నాగార్జున వెంట ఉండి స్వామితో విత్ డ్రా చేయించారు.

# ములుగు జిల్లా కేంద్రంలోని మీసేవ కేంద్రాల ఆకస్మిక తనిఖీ





**నూతన రేషన్ కార్డుల నమోదు ప్రక్రియ పరిశీలన నిర్ణయించిన రుసుము కంటే ఎక్కువ తీసుకున్నట్లయితే కఠిన చర్యలు**

ములుగు జిల్లా న్యూస్ ఫిబ్రవరి 13 పల్లె వెలుగు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల నమోదు ప్రక్రియలో భాగంగా ములుగు మరియు వెంకటాపూర్ మండలాలలోని పలు మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డుల దరఖాస్తు నమోదు ప్రక్రియను జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేన్ %ఽ% ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్, డిప్యూటీ తహసిల్దార్ నితీష్ మరియు డిస్ట్రిక్ట్ మేనేజర్ మీసేవ విజయ్ లు తనిఖీ చేశారు. ఆహార భద్రత కార్డులో కొత్తగా కుటుంబ సభ్యుని నమోదుకు మరియు తొలగించడానికి మరియు కుటుంబ సభ్యుని పేరు, వయస్సు, చిరునామా, ఆధార్ నెంబర్ లను సవరణ చేసుకొనుటకు మీ సేవలో అవకాశం కలదు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆహార భద్రత కార్డు దరఖాస్తు సర్వీస్ గురించి మీసేవ కేంద్ర నిర్వాహకులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రజలు నిర?ిత రుసుము చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు నమోదు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు మరియు తప్పులు లేకుండా అప్లికేషన్ నమోదు చేయాలని తెలిపారు. గతంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ ద్వారా దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులు మరల దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. మళ్లీ దరఖాస్తు చేయాలని నిర?యం వారి ఇష్టం. ప్రతి ఒక్క మీసేవ సెంటర్లో సిటిజన్ చార్టర్, మీసేవ ఫ్లెక్సీ, ఇంటర్నెట్ , స్టేషనరీ తప్పకుండా ఉండాలని, దరఖాస్తు దారునితో దురుసుగా ప్రవర్తించవద్దని తెలిపారు. నిర?యించిన రుసుము కంటే ఎక్కువగా రుసుము తీసుకున్నట్లయితే అట్టి మీసేవ కేంద్రం పైన కఠిన చర్యలు తీసుకుంటామని మీసేవ కేంద్ర యజమానులను హెచ్చరించారు. దరఖాస్తుదారునికి తప్పనిసరిగా మీసేవ రశీదు పత్రాన్ని ఇవ్వాలని సూచించారు. అలాగే లేబర్ కార్డు గురించి ముఖ్య సూచన: రాష్ట్రంలో నిర్మాణ కార్మికుల ప్రయోజనం కోసం తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ శాఖ ప్రవేశపెట్టిన లేబర్ కార్డు సర్వీసును అందరూ సద్వినియోగం చేసుకోవాలి. అనధికారిక లొకేషన్లలో మీసేవ లాగిన్ ఉపయోగించి లేబర్ కార్డు దరఖాస్తు చేసినట్లయితే అట్టి మీసేవ కేంద్రాన్ని మరియు లాగిన్ ఐడిని పూర్తిగా డి-ఆక్టివేషన్ చేయబడునని మీసేవ కేంద్ర యజమానులను ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ హెచ్చరించారు. మరియు మీసేవ రశీదు లో ఉన్న నిర?ిత రుసుమును మాత్రమే తీసుకోవాలని ఎక్కువగా తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు.నిరంతరం పర్యవేక్షణ.

**ములుగు ఎస్పీ డా. శబరీష్. పి ఐపిఎస్**



ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 పల్లె వెలుగు ములుగు జిల్లా పరిధిలోఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి ఐపిఎస్. ఆదేశించారు. ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ములుగు డి.ఎస్.పి రవీందర్, ఇన్స్పెక్టర్లు మరియు సబ్ ఇన్స్పెక్టర్లు లతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా పోలీస్ అధికారులు ములుగు జిల్లా లోని మైనింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని తెలిపారు. ములుగు జిల్లా గోదావరి నదీ పరివాహక ప్రాంతమైనందున, ఇసుక అక్రమంగా తరలించే అవకాశాలు ఎక్కువగా ఉండటం వలన, జిల్లాలోని వాగులు, నది పరివాహక ప్రాంతాలలో ఇసుక అక్రమ తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆకస్మిక తనిఖీల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు శాఖ, మైనింగ్ శాఖ అధికారులు సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు. జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్య స్థానం, అలాంటి ఉల్లంఘన మరియు అక్రమాలపై భారతీయ న్యాయ సంహిత( బి ఎన్ ఎస్ ), పి డి పి పి యాక్ట్ %ఽ% మైనింగ్ యాక్ట్ చట్టాల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధాన నిర్వాహకులు పేర్లను తప్పకుండా బయటకు తీసుకువచ్చి వారిపై కూడా చర్యలు తీసుకోవాలి అని అన్నారు.

# ఉర్దూ జూనియర్ కళాశాలకు సొంత భవనం లేకపోవడం దారుణం



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 13 . పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలో గత ఏడు సంవత్సరాలుగా మైనార్టీ ఉర్దూ జూనియర్ కళాశాలకు సొంత భవనాలు లేకపోవడం దారుణమని పిడిఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ విమర్శించారు. శుక్రవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ, జానో జాగో నేషనల్ సెక్రెటరీ సయ్యద్ మహబూబ్ బాషా మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో మైనార్టీ ఉర్దూ కళాశాల ఏర్పడి ఏడు సంవత్సరాలు దాటిన నేటికీ సొంత భవనం లేక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో కేవలం రెండు గదులలో ఉర్దూ జూనియర్ కళాశాల నడపడం దారుణం అన్నారు. 2018లో నంద్యాల లో ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగింది.నంద్యాల చుట్టుపక్కల పరిసరాలలో మైనార్టీ జనాభా ఎక్కువగా ఉండటంతో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయంలో నంద్యాల పట్టణానికి ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు అయింది. నేడు నంద్యాల చెందిన ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ మంత్రి పదవి ఇవ్వడంతో మైనార్టీ ప్రజలు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ గారు చొరవ చూపి ఉర్దూ జూనియర్ కళాశాలను నంద్యాల నడిబొడ్డున ఉన్న బాలాజీ కాంప్లెక్స్ వక్ఫ్ బోర్డ్ స్థలంలోని మాజీ ఇక్రా పాఠశాలలో ఉర్దూ జూనియర్ కళాశాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సొంత భవనం లేక రెండే గదులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న టువంటి మైనార్టీ విద్యార్థులకు శాశ్వత భవనంగా, ఈ భవనాన్ని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉర్దూ జూనియర్ కళాశాలలో ల్యాబ్ అసిస్టెంట్లు తగిన సిబ్బందిని నియమించాలని కోరారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు బాబా ఫక్రుద్దీన్, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, ఆర్ సి పి ఐ జిల్లా కార్యదర్శి రఘురాజు, నంద్యాల నియోజకవర్గంలో ఇన్సాఫ్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాముడు,ఎంసీపీయూ జిల్లా కార్యదర్శి నాగరాముడు, రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్,రాష్ట్ర అధ్యక్షులు ఓబులేష్ జిల్లా కార్యదర్శి వెంకట్ ,నంద్యాల



మార్కెట్ అధ్యక్షులు హర్షద్ భాయ్ నంద్యాల మార్కెట్ నాయకులు జాకీర్ భాయ్ పట్టణ అధ్యక్షులు ఎజాజ్ పట్టణ కార్యదర్శి కరిముల్లా వైస్ ప్రెసిడెంట్ మజీద్ ఖాన్ రెండు రాష్ట్రాల క్రిస్టియన్ ప్రధాన కార్యదర్శి జానయ్య సెంట్రల్ కమిటీ నెంబర్ మరియు పెద్ద ఉసేన్ స్టేట్ కో ఆర్డినేటర్ సురేష్ మరియు మధుబాబు,ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు మహబూబ్ బాషా,వైసిపి సీనియర్ నాయకులు రసూల్ ఆజాద్, కౌన్సిలింగ్ జిల్లా అధ్యక్షులు జిఎం గౌస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మస్తాన్ ఖాన్,జిల్లా నాయకుడు సందీప్,రాష్ట్ర కన్వీనర్ కుమార్ జిల్లా అధ్యక్షుడు సాయిరాం రెడ్డి,రాష్ట్ర కన్వీనర్ కుమార్, మొదలైన వారు నాయకులు పాల్గొన్నారు.

## అసంఘటిత రంగ కార్మికులకు ఉచితంగా ఈశ్రమ్ నమోదు



దొర్నిపాడు ఫిబ్రవరి 13 పల్లె వెలుగు దొర్నిపాడుమండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉచితంగా ఈ శ్రమ పోర్టల్ లో పేరు నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం కింద పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ సామాజిక భద్రతతో పాటు వివిధ సంక్షేమ పథకాలు పొందవచ్చు అన్నారు ఈ పథకంలో చేరిన వారం దరికీ 12 అంకెల తో కూడినప్రత్యేక గుర్తింపు కార్డు ఉంటుం దన్నారు కార్డు కలిగిన వారికి ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రతా పథకాలు వివిధ సంక్షేమ పథకాలు వర్తింప చేయడం జరుగుతుందన్నారు ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా పథకం కింద ప్రమాద మరణము, అంగవైకల్యం చెందితే ఉచితంగా రెండు లక్షల రూపాయల బీమా వర్తిస్తుం దన్నారు, ఈ పథకం పొందేందుకు 16 సంవత్సరములు నుండి 59 సంవత్సరాలు వయసు కలిగిన వారు, ఆదాయపు పన్నుచెల్లించని వారు, ఈపీఎఫ్ స్టేట్ ఇన్సూరెన్స్ సదుపాయం లేని వారు, కార్మిక కేటగిరీలో తప్పనిసరిగా పని చేస్తున్నవారు వ్యవసాయ, ఉపాధి ,చిన్న సన్న కారురై తులు ,వ్యవసాయ కూలీలు పాడి పరిశ్రమ ,తాపీ, పెయింటర్లు వంటి వివిధ రకాల పనివృత్తుల వారికి ఈ పథకం వర్తిస్తుందన్నారు మరిన్ని వివరాల కొరకు ఆయా గ్రామాల లో గల సచివా లయాలను సి ఎస్ సి సెంటర్ల యందు కార్మిక శాఖ కార్యములు సంప్రదించాలని ఆమె తెలిపారు

# పేద విద్యార్థినులపై రాజారెడ్డి ఔదార్యం

**సొంత నిధులతో విద్యార్థినులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన రాజారెడ్డి**

బనగానపల్లె ఫిబ్రవరి 13 పల్లె వెలుగు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థినుల పట్ల బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఇల్లూరు కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు గణతంత్ర దినోత్సవం నాడు పాఠశాలకు అతిథిగా వెళ్లిన రాజారెడ్డిని క్రీడా దుస్తులు కావలెనని అడిగారు. వారి విన్నపం మేరకు ఆయన గురువారం తన సొంత నిధులతో 15వేల రూపాయలు వెచ్చించి క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థినులు అందరికీ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బాలికలు క్రీడల్లో రాణించాలని ప్రతిఒక్కరి జీవితంలో క్రీడలు ఒభాగం కావాలన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం లభిస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం చాలా మంది విద్యార్థుల్లో ప్రతిభ ఉన్నా వారికి సరైన ప్రోత్సాహంలేక వెనకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి ఆధునిక యుగంలో చాలామంది సెల్ , టీవీ లు చూస్తూ సమయాన్ని వృథా చేస్తున్నారని, విలువతరకు వాటికి దూరంగా ఉండాలన్నారు. దినపత్రికలు చదవడం , పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్ రెడ్డి ,



ఉపాధ్యాయులు కుమార్ బాబు , రామచంద్రారెడ్డి , సుధాకర్ , వ్యాయామ ఉపాధ్యాయుడు సురేంద్రారెడ్డి , విద్యా కమిటీ ఛైర్మన్ మహేంద్ర , వైస్ ఛైర్మన్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 13 పల్లె వెలుగు ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని గురువారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా వారు ఆళ్లగడ్డ నియోజకవర్గం లో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యో యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు .కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# ప్రభుత్వ ముస్లిం ఉద్యోగస్తులకు ఉపవాస దీక్ష విరమణకు గంట ముందు వెళ్ళుటకు వెసులుబాటు- పేద ముస్లింలకు రంజాన్ తోఫా పథకం అమలు:-కురువ రమేష్

**పాములపాడు ఫిబ్రవరి 13 పల్లె వెలుగు** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ లోని ముస్లిం ఉద్యోగస్తులకు రంజాన్ నెలలో ఉపవాస దీక్ష విరమణకు గంట ముందు వెళ్ళుటకు వెసులుబాటు మరియు పేద ముస్లింల కొరకు రంజాన్ తోఫా పథకం అమలు చేస్తున్నట్లు ప్రభుత్వ టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ %ఽ% నందికొట్కూరు నియోజవర్గ టిడిపి యువ నాయకుడు కురువ.రమేష్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందరరేగా ప్రభుత్వ టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ %ఽ% తెలుగుదేశం పార్టీ నందికొట్కూరు నియోజవర్గ యువ నాయకుడు కురువ.రమేష్ మాట్లాడుతూ ముందుగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ నెల శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఏపీ లో కూటమి ప్రభుత్వం 24 గంటల వ్యవధిలోనే ముస్లింలకు రెండో శుభవార్త చెప్పిందన్నారు. నిన్న సచివాలయంలో జరిగిన కార్యదర్శులు, విభాగాధిపతుల సమావేశంలో సీఎం చంద్రబాబు అధికారుల సమక్షంలోనే ముస్లింలకు సంబంధించి ఓ కీలక ప్రకటన చేయగా,ఇవాళ ప్రభుత్వం మరో విషయంలో ముస్లిం ఉద్యోగులకు ఊరట కలిగించేలా మరో ఉత్తర్వు జారీ చేసిందన్నారు. దీంతో త్వరలో ప్రారంభమయ్యే రంజాన్ మాసం కంటే ముందే ముస్లింలకు గుడ్ న్యూస్ లభించినట్లయిందన్నారు.. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ముస్లింలకు రంజాన్ తోఫా పథకం అమలు చేసింది. దీని ద్వారా రంజాన్ మాసంలో పేద ముస్లింలకు అవసరమైన నిత్యావసర వస్తువులు అందించే వారనీ, ఈ పథకాన్ని అప్పట్లో ఐదేళ్ల పాటు విజయవంతంగా అమలు చేసినా ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పక్కనబెట్టేసిందన్నారు. ఇప్పుడు దాన్ని పునరుద్ధరించాలని చంద్రబాబు నిన్న కార్యదర్శుల సమావేశంలో అధికారుల్ని ఆదేశించారన్నారు. దీనికి కొనసాగింపుగా ఇవాళ రంజాన్ మాసానికి సంబంధించి ప్రభుత్వం మరో ఉత్తర్వు జారీ చేసింది. రంజాన్ మాసం సందరరేగా ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వ ఆఫీసుల నుంచి ఓ గంట ముందుగానే ఇంటికి వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఇవాళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

చేసిందన్నారు. వచ్చే నెల 2 నుంచి 30వ తేదీ వరకూ రంజాన్ మాసం మొత్తం ఇలా అన్ని ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు గంట ముందు ఇళ్లకు వెళ్లేందుకు అవకాశం కల్పించిందన్నారు. ఇందులో టీచర్లు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇలా అందరికీ వెసులుబాటు ఇచ్చారన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల విరమణ సందర్భంగా ఈ వెసులుబాటు ఇచ్చారన్నారు.

# అస్సాం ముఖ్యమంత్రి తో సమావేశమైన వేంపెంట టేకూరి.నాగేశ్వరరావు.




**పాములపాడు ఫిబ్రవరి 13 పల్లె వెలుగు** -పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు సింగపూర్ లో జరిగిన సమావేశంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మతో సమావేశం కావడం జరిగింది. ఈ సందరరేగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగపూర్ లోని, షాంగ్రి- లా హొటల్లో జరిగిన వివిధ కంపెనీల ప్రతినిధుల సమావేశంలో పాల్గొనడానికి ఇక్కడికి వచ్చిన ఇండియా హై కమిషనర్ హెచ్.ఇ. డాక్టర్ శిల్పక్ అంబులె , అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మ లకు ఘనంగా ఆహ్వానం పలకడం జరిగిందన్నారు. వారితో కలిసి చర్చ సమావేశంలో నేను పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సందరరేగా అస్సాం ముఖ్యమంత్రి సింగపూర్ వివిధ కంపెనీల ప్రతినిధులకు మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరడం జరిగింది. అనంతరం అందరితో కలిసి విందు భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సాంస్కృతిక కళాసారధి ప్రెసిడెంట్- రత్నకుమార్, కార్యవర్గ సభ్యులు సుబ్బు, బాలు, శ్రీరామ్, తెలంగాణ కల్చరల్ సొసైటీ ప్రెసిడెంట్- కడప.రమేష్, వైస్ ప్రెసిడెంట్- దుర్గ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు శివ,సుగుణాకర్ రెడ్డి, సింగపూర్ తెలుగు సమాజం కార్యవర్గ సభ్యులు, తదితర స్వఛరేద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# తప్పులు చేసిన వారు తప్పించుకోలేరు బీమంత్రి కొల్లు రవీంద్ర

## అక్రమ కేసులు బనాయించే సంస్కృతి వైకాపా అదే: ఆర్టీసీ చైర్మన్ కొనకొల్ల నారాయణ

**విజయవాడ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 13 పల్లె వెలుగు**
ధన, మాన, ప్రాణాలను రక్షించాల్సినవారే చీడ పురుగుల్లా తయారయ్యారని . నాయకుడు మంచోడైతే సమాజానికి మంచి జరుగుతుందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు అన్నారు గురువారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్ద పెద్ద మహానుభావులు పుట్టిన నేలపై ఈ వల్లభనేని వంశీ పుట్టి ఈ నేలను అపవిత్రం చేశారన్నారు. గత10 సంవత్సరాల నుండి గన్నవరంలో మట్టిని అక్రమంగా తరలించారని, తెలుగుదేశం ప్రభుత్వం గన్నవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తే వంశీ దాన్ని దుర్వినియోగం చేశారన్నారు. సభ్య సమాజం తల దించుకునేలా వంశీ ప్రవర్తన ఉంటుందని వంశీలో ఏం చూసి జగన్ పార్టీలోకి తీసుకున్నాడో తెలియదన్నారు. నేడు జగన్ ప్రతిపక్ష హొదాకు తగదని తిరస్కరించబడ్డాడని వంశీ దుర్మార్గాలకు అంతం పలకాలని కోరారు. చంద్రబాబు హొదా పోగొట్టడానికి రాజీ పడమంటే నేను రాజీ పడలేదు. నాకు క్యారెక్టర్ ముఖ్యమని చెప్పానని జగన్ ఇలాంటి విష సంస్కృతిని ప్రోత్సహిస్తారన్నారు. 2014లో 2019లో పోటీ చేసిన డాక్టర్ రామచంద్ర గానీ, నేను గానీ ఎప్పుడూ బూతులు మాట్లాడలేదు. బుట్టా రామచంద్ర గానీ నేను గానీ పోటీ చేసినప్పుడు ఎలాంటి అక్రమాలు జరగలేదన్నారు. తనపై అనేక నిరాధార నిందలు మోపారని గన్నవరంలో 400 మంది వైసీపీ నాయకుల మీద కేసులు పెట్టించినా అన్నీ గాలికొదిలి వంశీని జగన్ పార్టీలోకి తీసుకున్నాడన్నారు. వైసీపీ లో అవమానాలు మోయలేక తాను పార్టీ మారానన్నారు. చంద్రబాబుకు ప్రతిపక్ష హొదా తీసేయాలనే వంశీని జగన్ పార్టీలోకి తీసుకున్నాడని జగన్ కు రౌడీలంటే ఇష్టమని వల్లభనేని వంశీ కూడా ఒక రౌడీ కాబట్టి వంశీని జగన్ తన పార్టీలోకి చేర్చుకున్నాడన్నారు. వంశీ అక్రమ లే అవుట్లతో కామన్ సైట్లన్నీ అన్యాక్రాంతం చేశాడని విజయవాడ రూరల్ మండలం లో రోడ్లకు ఆనుకొని ఉన్న భూములను కార్పొరేషన్ లో లేకుండా చేశారని రూరల్ మండలంలో ఉన్న 9 గ్రామాల్లో ఒక్క లే అవుట్ లో కూడా కామన్ సైట్ వాడుకోలేని పరిస్థితి తీసుకొచ్చి అన్ని కబ్జాలు చేశారన్నారు. బ్రహ్మానంద చెరువు, పోలవరం మట్టిని అమ్ముకున్న పాపం ఊరికే పోదని అది శాపంలా వెంటాడుతుందని వంశీకి నేను పలుమార్లు చెప్పానని పోలవరం మట్టిని తవ్వడం వల్లనే అంబాపురం వద్ద ఇటీవల బుడమేరు పొంగి విజయవాడను ముంచాయన్నారు. ఎయిర్ పోర్టు భూముల్లో కూడా వంశీ అవినీతికి పాల్పడ్డారన్నారు. వైసీపీ నాయకుడైన తోట వెంకయ్య అనే డాక్యుమెంట్ రైటర్ ను అడ్డం పెట్టుకొని అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడాడని ఇలా పుంఖాను పుంఖాలుగా అవినీతికి పాల్పడాడన్నారు. పదేళ్లుగా ఎమ్మార్వోలుగా పనిచేసిన వారిమీద ప్రభుత్వం విచారణ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని కోరుతున్నానన్నారు. మాధురి, పాత ఎమ్మార్వో నరసింహులు వీరిద్దరు ట్యాంపరింగ్ చేయని రికార్డులు లేవన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నపుడు వంశీ కోసం పనిచేసిన వారి మీద వంశీ అక్రమ కేసులు బనాయించారని నరసయ్య ఇంటిపై దాడి చేసిన మాట వాస్తవం కాదా? రంగబాబు కాళు విరగ్గొట్టిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు ? తెలుగుదేశం పార్టీ కక్ష సాధింపులకు పాల్పడే పార్టీ కాదని ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగించే పార్టీ అని మంత్రి కొల్లు రవీంద్ర







అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేసి అనేక మంది తప్పుడు కేసులు పెట్టారని గన్నవరం పార్టీ తగలబెట్టిన కేసులో ఫిర్యాదుదారుడయిన సత్యవర్ధన్ ని కిడ్నాప్ చేసి బెదిరించి భయపెట్టి తప్పుడు స్టేట్మెంట్ ఇప్పించారన్నారు. కిడ్నాప్ వ్యవహారంపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై వంశీ ని అరెస్ట్ చేశారని ఏనాటికయినా ప్రజాస్వామ్యమే గెలుస్తుందన్నారు. జగన్ ని నమ్మి తప్పులు చేసిన వారు ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని అధికారం ఉంది కదా అన్ని విర్రవీగితే ఏం జరుగుతుందన్న దానికి వంశీ అరెస్ట్ నిదర్శనమని హెచ్చరించారు. వంశీకి రాజకీయ బిక్ష పెట్టి శాసనసభ్యుడిగా గెలిచేందుకు కారణం తెలుగుదేశం పార్టీ అని కన్నతల్లి లాంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని వంశీ తగలబెట్టించాడని దుయ్యబట్టారు. వైసీపీ నాయకులు చేసిన అక్రమాలు, పాపాలపై విచారణ జరుగుతుందని చట్టం నుంచి ఎవరు తప్పించుకోలేరన్నారు. రాజకీయ ప్రాధాన్యత కలిగిన క ృషా? జిల్లాని వైసీపీ నాయకులు భ్రష్టు పట్టించారని ఒక నాయకుడు క్యాసినోవా పెట్టిస్తాడు. నోటికొచ్చినట్లు బండ బూతులు తిడతాడు, ఒక మాజీ మంత్రి తీర ప్రాంతంలో భూములు కొట్టేసాడని , ఇంకో మాజీ మంత్రి తన భార్యనే రేషన్ బియ్యం కేసులో ఇరుక్కునేలా చేసిన దుర్మార్గులు వైసీపీ నేతలన్నారు. దాడులు చేసి, బూతులు తిట్టి జగన్ దగ్గర మెప్పు పొందాలని చుస్తే ఏమవుతుందో చూస్తున్నామని కంప్లైంట్ ఇచ్చిన దళితుడిపై బెదిరింపులకు, దుర్మార్గాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. జగన్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని ఏ రకంగా దోచుకున్నారో సొంత బాబాయిని ఏ రకంగా హత్య చేసారో అన్ని బయటికొస్తున్నాయని, విచారణ వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కక్ష పూరితంగా చేయాలనుకుంటే మా ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే అందరినీ జైలు లో పెట్టేవాళ్ళమని కూటమి ప్రభుత్వం ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని ప్రజాస్వామ్య బద్ధంగానే ముందుకు వెళుతుందన్నారు. అవినీతి, అరాచకాలకు పాల్పడినవారెవరూ కూడా శిక్ష నుంచి తప్పించుకోలేరన్నారు. అక్రమ కేసులు బనాయించే సంస్కృతి వైసీపీ పార్టీదని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ వ్యాఖ్యానించారు. గురువారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వల్లభనేని వంశీని అరెస్ట్ చేస్తే కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుందని వైసీపీ నాయకులంటున్నారని, అక్రమ అరెస్టులకు, కక్ష సాధింపులకు వైసీపీ నాయకులకు సాటి ఎవరూ లేరన్నారు. చంద్రబాబు నాయుడు , కొల్లు రవీంద్ర అచ్చెన్నాయుడు పై అక్రమ కేసులు బనాయించి అధికార దుర్వినియోగం చేసిన పార్టీ వైసీపీ పార్టీ అని మండిపడ్డారు. 2023 లో గన్నవరం టీడీపీ ఆఫీసులో సమావేశం జరుగుతుంటే వంశీ నాయకత్వంలోని అల్లరి మూకలు పార్టీ ఆఫీసుపై దాడి చేసి కార్లు తగలబెట్టి , కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసం చేస్తే సత్యవర్ధన్ కంప్లైంట్ ఇస్తే నాటి వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. పైగా ధ్వంసం చేసింది తెలుగుదేశం పార్టీ ఆఫీసునయితే , కేసులు పెట్టిందేమో తెలుగుదేశం పార్టీ నాయకులూ, కార్యకర్తల పైన ఇంత కన్నా అన్యాయమేంటని ప్రశ్నించారు. ఆడవారిపై కూడా కేసులు బనాయించి నిర్బంధంలో ఉంచిన దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమన్నారు. ఆఫీసులో పని చేసే షెడ్యూల్ కులానికి చెందిన సత్యవర్ధన్ దాడిపై కంప్లైంట్ ఇస్తే ఆ కంప్లైంట్ ని బలహీనపరిచేందుకు అతన్ని కిడ్నాప్ చేసి బెదిరించి సాక్ష్యాలను తయారు మారు చేసేందుకు ప్రయత్నించారని, కిడ్నాప్ పై సత్యవర్ధన్ కుటుంబ సభ్యులు చేసిన కంప్లైంట్ కి వంశీని పోలీసులు అరెస్ట్ చేసారన్నారు. దళితుల్ని కిడ్నాప్ చేసి బెదిరించి, లొంగదీసుకుని కేసుని తారుమారు చేయాలని చూసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఐపీసీ సెక్షన్ 506 ప్రకారం సాక్షుల్ని బెదిరిం చడం తీవ్రమైన నేరమని అక్రమ కేసులని మాట్లాడుతున్న వైసీపీ నాయకులు వారిని మించిన అక్రమార్కులు ఎవరూ లేరన్న వాస్తవాన్ని తెలుసుకోవాలన్నారు. గన్నవరం నియోజక వర్గంలో వంశీ వంశీ దుర్మార్గాలకు అంతే లేదన్నారు. పోలవ రం కాల్వపై లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వేసి, బ్రహం లింగం చెరువులోని మట్టిని తవ్వేసి అమ్ముకుని ఎయిర్పోర్ట్ భూముల్ని కూడా వదలకుండా తవ్వేశాడన్నారు . నకిలీ పట్టాలిచ్చి ప్రజలని మోసం చేసిన దుర్మార్గుడు వంశీ అని అన్నారు . వంశీ హయాంలో గన్నవరంలో 4వేల కోట్ల దోపిడీ జరిగిందని వంశీ చేసిన దుర్మార్గాలు, అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరు చట్టం ముందు సమానమేనని చేసిన తప్పులకు చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. వైసీపీ నాయకులు అక్రమ అరెస్టులని మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. లోకేష్ ప్రజాస్వామ్య పద్ధతిలో పాదయాత్ర చేస్తుంటే అడుగడుగునా ఆటంకాలు స ృష్టించి నాపై, కొల్లు రవీంద్ర, యార్లగడ్డ వెంకట రావులపై తప్పుడు కేసులు పెట్టా రని అక్రమ కేసులు పెట్టే సంస్కృతి వైసీపీదే అని దుయ్యబట్టారు.

# జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు

## ఎంవిఐ, కె రవీంద్ర కుమార్,



**కర్నూలు పల్లె వెలుగు ....** కర్నూలు జిల్లా కర్నూలు మండలం బి తాండ్రపాడు గ్రామం లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాలు 28వ రోజు కొనసాగుతున్నాయి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆదేశాల మేరకు నిర్వహించారు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె రవీంద్ర కుమార్, పర్యవేక్షణలో రోడ్డు భద్రత సదస్సు కొనసాగింది, ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీల మేనేజర్లు, సర్వేర్స్, ఇన్సూరెన్స్ ఏజెంట్లు మరియు డ్రైవర్లు, ప్రజలు వాహనదారులు హాజరయ్యారు. ఈ సందరరేగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా, డ్రైవర్లకు వాహనాదారులకు రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర? అవగాహన కల్పించరు. అనంతరం ఇన్సూరెన్స్ కంపెనీల మేనేజర్లు మాట్లాడుతూ వాహనదారులు వాహనలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ను కట్టుకోవాలని వాహన యజమానులకు తెలియజేశారు. వాహనానికి సంబంధించిన రికార్డు కరెక్టుగా ఉండి ఇన్సూరెన్స్ ఉంటే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వాహంలో ఉండే మనుషులకు మరియు వాహనం ఎదుటివారికి గాయపడిన, చనిపోయిన వారికి ఇన్సూరెన్స్ కంపెనీ వారు గాయపడిన, చనిపోయిన, కుటుంబానికి ప్రమాద బీమాను అందిస్తారు. వాహన రికార్డులో ఏ ఒక్కటి లేకున్నా ప్రమాద బీమా వర్తింపదని వారు అన్నారు. కొత్త వాహనాలు కోన్నప్పుడు ఫుల్ ఇన్సూరెన్స్ కట్టిస్తారు, దాని తర్వాత రెండు మూడు సంవత్సరాల తర్వాత వాహనాలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ను తప్పనిసరిగా కట్టుకోవాలని యజమానులకు తెలిపారు. వివాహనాలకు ఇన్సూరెన్స్ కట్టేటప్పుడు వాహనానికి సంబంధించిన రికార్డు అనగా ఆర్సి బుక్, పొల్యూషన్, రోడ్డు పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి అని తెలిపారు. ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమన్నారు, వాహనదారులు మత్తు పదార్థాలు, మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు, ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాం డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ సర్వేర్ ఎంఏ ఆఫీజ్, ఎమ్మెస్ఏ మోటర్ కంపెనీ మేనేజర్స్ షకీల్ అహ్మద్, ఇలియాజ్ అహమ్మద్, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్ కృష?, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ శబజ్ మహమ్మద్, లిబర్టీ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్ సుంకన్న, బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ సేల్స్ విజయ్ కుమార్, సేల్స్ మేనేజర్ మహబూబ్ బాషా, ఇఫ్కో టోకియా క్లెయిమ్స్ మేనేజర్ ఇంతియాజ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే రవీంద్ర కుమార్ ఎం బి సుధాకర్ రెడ్డి. నాగరాజు నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి. బాబు కిషోర్, గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్లు చలపతి, వి. విజయ భాస్కర్, మరియు హొమ్ గార్డ్లు. డ్రైవర్లు మరియు యజమాన్యం, ఇతర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మభ్యపెట్టడానికే, రైతు విశిష్ట సంఖ్య నమోదు : సిపిఎం

## బ్యాంకు లో జీరో అకౌంట్ లు చేసుకుంటే ఇప్పటివరకు జీరో అకౌంట్లు జీరో గానే మిగిలిపోయాయి కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చే అన్ని పథకాలు వర్తించాలంటే రైతు విశిష్ట సంఖ్య నమోదు

**డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 13** స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేఖర్లతో సిపిఎం మండల కార్యదర్శి కోయలకొండ నాగరాజు, పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, చిన్న రహిమాన్ లు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు, డోన్ నియోజకవర్గంలో ఈ సంవత్సరం ప్రధాన పంటగా కందివేయడం జరిగిందని, పంట ఇంటికొచ్చిన వెంటనే 13,000 వేల రూపాయలు ఉన్న ధర 7,540రూపాయలకు తగ్గడం వలన రైతులు పెట్టిన పెట్టుబడి రాక పెట్టుబడి కోసం తెచ్చుకున్న అప్పులు తీర్చుకోడానికి గుంటూరు, బెంగళూరు, హైదరాబాద్ ప్రాంతాలకు వలసలు పోవడం జరిగిందనివారు అన్నారు.ప్రస్తుతం గ్రామాలలో చాలా మంది రైతులు లేరని, ఈ సమయంలో కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చే అన్ని పథకాలు వర్తించాలంటే రైతు విశిష్ట సంఖ్య నమోదు పార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి నమోదు చేసుకోవాలని చెప్పడం రైతులను ఇబ్బంది, లేక మభ్యపెట్టడమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సుదూరా ప్రాంతాలకు వలస వెళ్లిన రైతులు వెంటనే తిరిగి రావడానికి ఇబ్బంది పడుతున్నారని, గతంలో కూడా కేంద్ర బీజేపీ ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విదేశాలలో ఉన్న నల్లడబ్బు తెచ్చి తలకు పదిహేను లక్షలు అకౌంట్ లో వేస్తానని ప్రజలను నమ్మించి, ఇలాగే పనులు వదులుకొని బ్యాంకుల చుట్టు తిరిగి తిరిగి బ్యాంకులో జీరో అకౌంట్ లు చేసుకుంటే, ఇప్పటి వరకు జీరో అకౌంట్ లు జీరోగానే మిగిలిపోయాయాని, మోడీ పదాన్నే కూటమి ప్రభుత్వం అనుసరిస్తుందని, ప్రజలకు అనుమానం కలుగుతుందని వారు తెలిపారు,విశిష్ట సంఖ్య నమోదు కూడా డెడ్ లైన్ తేది పెట్టి రైతులను ఇబ్బంది పెట్టడం కరెక్ట్ కాదని, రైతులు రైతు భరోసా కేంద్రం దగ్గర లైన్ లోనిలబడుతున్నారని,రైతులకు రైతు భరోసా కేంద్రం దగ్గర కాస్త లేటైన ఉండడానికి సరియైన మంచినీటి సౌకర్యం లేక నిలబడలేక పోతున్నారని, రైతులకు రైతు భరోసా కేంద్రల కాడ మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని వారు అగ్రికల్చర్ అధికారులను కోరారు,రైతు విశిష్ట సంఖ్య నమోదు ముగింపు తేదిని ఇంక పొగిడించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడవలసిన బాధ్యత అగ్రికల్చర్ అధికారుల పైన ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్బర్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ సంక్షేమ పథకాల తో పాటు అవసరం లో ఉన్న పేదలకు రుణాలు మంజూరు చేయండి





## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు**....వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల తో పాటు అవసరం లో ఉన్న పేదలకు రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బ్యాంకర్ల కు సూచించారు.గురువారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్ లో బ్యాంకర్లకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (%ణజజ%) సమావేశం లో జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రుణాల మంజూరు గురించి బ్యాంకర్లతో సమీక్షించారు..ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారికి త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు.. అగ్రికల్చర్ ఇన్రాఫ్ట్రక్చర్ కు సంబంధించి 24 శాతం మాత్రమే రుణాలు మంజూరు చేశారని, ఇంకా 60 కోట్లు రుణాలు ఇచ్చే అవకాశం ఉందని, మంజూరు చేయాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.. అదే విధంగా అగ్రికల్చర్ టర్మ్ లోన్లు కూడా 69 శాతం మంజూరు చేశారని, నిర్దేశించిన లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అగ్రికల్చర్ ఇన్రాఫ్ట్రక్చర్ కు సంబంధించి గ్రామాల్లో వ్యవసాయ పరికరాలు అవసరమైన రైతులను గుర్తించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు..అలాగే రెన్యూవబుల్ ఎనర్జీ కి సంబంధించి కూడా 15 శాతం మాత్రమే రుణాలు ఇచ్చారని, రుణాలు మంజూరు చేసి రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.. ఎంఎస్ఎంఈ లకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, కరూర్ వైశ్యా బ్యాంక్, ధనలక్ష్మి బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్యాంక్ లు నిర్దేశించిన లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్నాయని, లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడం లో వెనుక బడి ఉన్నారని, లోన్ లు ఇప్పించలేనపుడు కార్డులు ఇచ్చి ఉపయోగం ఉండదని కలెక్టర్ వ్యాఖ్యానించారు.. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఈ అంశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ కార్యక్రమానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలన్నారు.. ఇందుకు సంబంధించి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, ఎస్ బి ఐ బ్యాంక్ లో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, ఈ నెలాఖరు లోపు అన్నింటికీ రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. పిఎమ్ విశ్వకర్మ యోజన కు సంబంధించిన దరఖాస్తులను కూడా త్వరితగతిన డిస్పోజ్ చేయాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు..నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకానికి సంబంధించి కొల్లేటరల్ షూరిటీ కారణంగా బ్యాంకర్లు రుణాల మంజూరుకు ముందుకు రావడం లేదని, ఈ అంశంపై రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చించాలని కలెక్టర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ లను ఆదేశించారు.. ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీమ్, ప్రధానమంత్రి ముద్ర యోజన కు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించి రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.. ఎడ్యుకేషన్ లోన్ లు ఇచ్చి పేద విద్యార్థులను ప్రోత్సహించాలని, లక్ష్యాలను నిర్దేశించుకొని ఎడ్యుకేషన్ లోన్ లు ఇవ్వడంలో పురోగతి తీసుకొని రావాలన్నారు.. స్టాండ్ అప్ ఇండియా కి సంబంధించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఎస్ హెచ్ జి లోన్ లు ఇవ్వడంలో కూడా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు త్వరితగతిన రుణాలు ఇవ్వాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు..రుణాలకు సంబంధించి వాయిదా మొత్తాలు సకాలంలో తిరిగి చెల్లించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..అవసరంలో ఉన్న పేదలకు రుణాలు మంజూరు చేసి మానవత్వాన్ని చూపించాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు..చిన్న చిన్న మొత్తాల కొరకు ఆత్మహత్యలు చేసుకున్న వార్తలు నిత్యం వార్తల్లో చూస్తుంటామని, నిజంగా అవసరం ఉన్న వారు లోన్ కొరకు బ్యాంక్ ల వద్దకు వస్తే, అటువంటి వారికి లోన్ లు ఇచ్చి ఆదుకోవాలని కలెక్టర్ సూచించారు.. సమావేశంలో కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంక్ ఆఫీసర్ అభిషేక్, నాబార్డ్ డిడిఎమ్ సుబ్బారెడ్డి, ఎల్ డి ఎమ్ రామచంద్ర రావు, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్ ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

# వినియోగదారుల హక్కులను పరిరక్షించాలి






## ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మోసాలను అరికట్టాలి అవగాహన కార్యక్రమాలతో పాటు చట్టాలను అమలు చేయాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు,పల్లె వెలుగు**....వినియోగదారుల హక్కులను పరిరక్షించే విధంగా ఆయా ప్రభుత్వ శాఖలు గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. గురువారం కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాల్లో జిల్లా వినియోగదారుల రక్షణ మండలి (%ఱఱర్‌తీఱష్ ఎశీఅంబఎవతీ జూతీశీవష్ఱశీఅ ఎశీబఅఎఱఱశ్రీ%) సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సందఠరేగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు, కూరగాయలు అమ్మే దుకాణాలను నిత్యం తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు ..హెూటళ్ళు,సూపర్ మార్కెట్లు, ఎంఎల్ఎస్ పాయింట్స్, పెట్రోల్ బంక్లు,మార్కెట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, తూకాల్లో మోసాలు, కల్తీ ఆహారం, ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయం లాంటి మోసాలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు.. ఇందుకోసం సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీల్లో సంబంధిత శాఖల అధికారులతో పాటు కన్స్యూమర్ కౌన్సిల్ సభ్యులు కూడా ఉండాలని సూచించారు.. వ్యవసాయ మార్కెట్లలో మిర్చి, పత్తి , ఇతర ధాన్యాల సేకరణ సమయంలో పెద్ద ఎత్తున జరిగే అమ్మకాల్లో తూకాల్లో ఎక్కువ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున రైతులకు అన్యాయం జరగకుండా ప్రత్యేక ద ృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..లక్ష్యాలకు మించి తనిఖీలు నిర్వహించి, అక్రమాలు చేసే వారిపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..కేసు నమోదు చేసి, కేవలం రూ.5 వేలు ఫైన్ వేస్తే చాలదని, కఠిన చర్యలు తీసుకునే విధంగా ఐపీసీ సెక్షన్లను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..వినియోగ దారులకు అవగాహన కార్యక్రమాలతో పాటు చట్టాలను కూడా అమలు పరచాలని కలెక్టర్ ఆదేశించారు. దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్ మంజూరు చేసే సమయంలో సదరు దుకాణాల్లో వినియోగదారులకు కనీస సదుపాయాలు కల్పిస్తున్నారా ?లేదా? పరిశీలించాలని మునిసిపల్ కమీషనర్ లను ఆదేశించారు..అన్ని ప్రభుత్వ సంస్థల్లో తాగునీటి ఏర్పాటు వంటి కనీస వసతులను ఏర్పాటు చేయాలని, అలాగే ప్రైవేట్ సంస్థల్లో కూడా ఏర్పాటు చేసే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..హాస్పిటల్స్ లో దివ్యాంగుల కోసం ర్యాంపులు, తాగునీటి వంటి వసతులను ఏర్పాటు చేయాలన్నారు.. స్కానింగ్ సెంటర్ల లో తగిన సదుపాయాలు కల్పించాలని, అదే విధంగా పత్రికల్లో వస్తున్న ఫిర్యాదులను పరిగణన లోకి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని అడిషనల్ డిఎంహెచ్వో ను ఆదేశించారు.. వేసవి కాలం వస్తున్నందున డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ లను కూడా తనిఖీ చేసి నిర్దేశించిన ప్రమాణాలు ఉన్నాయా లేదా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..శానిటేషన్, తాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా, క్లోరినేషన్ పరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ వాహనాల ద్వారా సరుకులు తూకం చేసేటపుడు గోనె సంచులు వేయడం వల్ల వినియోగదారులు నష్టపోతున్నారని సభ్యులు కలెక్టర్ ద ృష్టికి తీసుకు రాగా తూకాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఎస్వో ను ఆదేశించారు. వినియోగదారులు కూడా మోసాలు జరిగినప్పుడు మౌనంగా ఉండకూడదని, ప్రశ్నించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.. గ్యాస్ సిలిండర్ కు వాచర్ వేయకుండా సరఫరా చేస్తున్నట్లు సభ్యులు కలెక్టర్ ద ృష్టికి తీసుకురాగా, గ్యాస్ ఏజెన్సీ లకు తగిన చర్యలు తీసుకునేలా ఉత్తర్వులు జారీ చేయాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు.. లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ,హెల్త్, ఆర్టీసీ, మున్సిపాలిటీ లు తదితర అన్ని శాఖలు వినియోగదారుల హక్కులకు భంగం కలగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. వచ్చే సమావేశం నాటికి అన్ని శాఖలు యాక్షన్ టేకన్ రిపోర్ట్ లు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవం సందఠరేగా వినియోగదారులకు అవగాహనా కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు వ్యాస రచన, వక్త ృత్వ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.. 220 పాఠశాలలో కన్స్యూమర్ క్లబ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ఆయా శాఖల ఆధ్వర్యంలో హెూటళ్ళు, బస్ స్టాండ్లు తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు అదనపు మున్సిపల్ కమీషనర్ ఆర్జీవీ క ృష?, ఆదోని మున్సిపల్ కమీషనర్ క ృష?, వినియోగదారుల సంఘం కార్యదర్శి శివమోహన్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్ రాజు, అదనపు డిఎంహెచ్ఓ డా.భాస్కర్, ఆర్టీసి ఆర్ఎం శ్రీనివాసులు, ఆర్టీఓ లాల్ సింగ్ చౌహాన్, వినియోగదారుల పరిరక్షణ మండలి కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమరాతో నిఘా అసాంఘీక కార్యకలపాలకు చెక్







**కొత్తపల్లి: పల్లె వెలుగు.**డ్రోన్ కెమెరా నిఘాతో గ్రామాల పొలిమేరలలో జరిగే అసాంఘీక కార్యకలపాలకు చెక్ పెట్టనున్నట్లు ఎస్ఐ ఎం. కేశవ సూచించారు. గురువారం . కొత్తపల్లి, గ్రామ శివారుల్లో డ్రోన్ కెమెరాతో నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామాలలో, బహిరంగ ప్రదేశాల్లో మధ్యపానం చేయడం, చట్టవ్యతిరేక, అసాంఘీక కార్యకపాలకు పాల్పడడం, పేకాటవంటి వాటిని నివారించేందుకు డ్రోన్ కెమెరాలను పోలీసులు వినియోగిస్తున్నారన్నారు. అదేవిధంగా గువ్వలకుంట్ల గ్రామ శివారుల్లో పేకాట ఆడుతున్న ప్రాంతాలలో డ్రోన్ కెమెరాతో నిఘాపెట్టామని ఎవ్వరు పేకాట ఆడుతూ పట్టుపడలేదని తెలిపారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు



**బనగానపల్లె ఫిబ్రవరి 13 పల్లె వెలుగు**... మండల పరిధిలోని దేవ నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జెకె ఆర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. సంఘం అధ్యక్షుడు బ్రహ్మానంద చారి విద్యార్థులకు ఈ బహుమతులను అందజేశారు ఈ సందఠరేగా విద్యార్థులకు పొదుపుపై అవగాహన కల్పించారు.బ్రహ్మానంద చారి మాట్లాడుతూ నేటి పొదుపు రేపటి భవిష్యత్తు బాటని ప్రతి ఒక్కరు పొదు పుకునాన్ని అలవర్చుకోవాలని డబ్బులు పొదుపు చేస్తే మన భవిష్యత్ అవసరాలకు ఉపయో గపడుతుందని అలాగే దేశానికి ఉపయోగపడే విద్యుత్తు ఇంధనం పెట్రోలు మంచినీరు మరి కొన్ని వస్తువులు పొదుపుగా వాడి మన భవిష్యత్ తరాలకు మంచిని అందించడమే కాకుండా దేశానికి ఉపయోగపడిన వారం అవుతామని బ్రహ్మానంద చారన్నారు పొదుపు విద్యా విశిష్టతను గురించి బ్రహ్మానంద చారి వివరించారు పాఠశాల హెచ్ఎం కే హుస్సేన్ వలి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు వివరించారు విద్యా విశిష్టతను వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కే హుస్సేన్ వలి ఉపాధ్యాయుడు కే బాలగురెడ్డి పాఠశాల చైర్మన్ వినోద్ కుమార్ అంగన్వాడి టీచర్ లక్ష్మీదేవి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు అనంతరం చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి.

### -మృతుడికి నివాళులు అర్పించిన ఆటో వర్కర్స్ యూనియన్ ( సీఐటీయు ).



**బేతంచెర్లఫిబ్రవరి13 పల్లె వెలుగు** డోన్ నియోజకవర్గ పరిధిలోని బేతంచెర్ల పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ కుమ్మరి కేశాలు (58సం.లు) డోన్ ఆటో వర్కర్స్ యూనియన్ లో సభ్యుడు.పాణ్యం మండలం సుగాలిమెట్ట దగ్గర బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమ్మరి కేశాలు మ ృతి చెందారు.ఆయన మ ృతికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బి.మద్దయ్య సంతాపం వ్యక్తం చేశారు. మ ృతుడు కుమ్మరి కేశాలు మ ృత దేహానికి పూల మాలలు వేసి, బేతంచెర్ల లో జరిగిన ఆయన అంత్యక్రియలలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివ రామ్ మరియు ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు. వారు కుమ్మరి కేశాలు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.అనంతరం డోన్ ఆటో వర్కర్స్ యూనియన్ నిధినుండి 5 వేలు రూపాయలు ఆర్థిక సహాయంగా కుటుంబ సభ్యులకు అందజేశారు.మ ృతునికి ఒక కుమారుడు,ముగ్గురు కుమార్తెలు కలరు. వారు మాట్లాడుతూ మ ృతుడు డోన్ నుండి బేతంచర్లకు టాటా మ్యాజిక్ ఆటో నడుపు కుంటూ,కుటుంబాన్ని పోషించుకునేవాడని,ఆయన రోడ్డు ప్రమాదంలో మ ృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.అంత్యక్రియల కార్యక్రమంలో డోన్, చిన్న మల్కాపురం ఆటో డ్రైవర్లు వేణు కుమార్, కిట్టు,రాజేష్,మద్దిలేటి స్వామి,డాన్ వెంకటేశ్వర్లు,సురేంద్ర పాల్గొని నివాళులు అర్పించారు.



## దొరికిన సెల్ ఫోన్ ను బాధితుడికి అప్పగింత.

### నిజాయతీని చాటుకున్న మక్బూల్ ను అభినందించిన .... కర్నూల్ డిఎస్పీ జె.బాబు ప్రసాద్

**కర్నూలు పల్లె వెలుగు** ...గురువారం కర్నూల్ పాత బస్టాండ్, పెద్ద పడకన కు చెందిన మక్బూల్ మసీదుకి పోయి నమాజ్ చేసుకొని వస్తూ ఉంటే దారిలో ఒక మొబైల్ ఫోన్ దొరికింది.కర్నూలు , ఎర్రబురుజుకి చెందిన మహేశ్వర ఆచారి ఓల్డ్ ఆంధ్రబ్యాంకు దగ్గర తన పిల్లలతో బయటకు వెళ్ళినప్పుడు మొబైల్ పోగొట్టుకున్నాడు.బాధితుడు మహేశ్వర ఆచారి వివరాలను పోలీసులు తెలుసుకున్నారు. బాధితుడైన మహేశ్వ ఆచారిని కర్నూలు డిస్పీ కార్యాలయానికి పిలిపించి కర్నూల్ డిఎస్పీ జె.బాబు ప్రసాద్ చేతుల మీదుగా మొబైల్ ఫోన్ ను అందజేశారు. నిజాయతీని చాటుకున్న మక్బూల్ ను కర్నూల్ డిఎస్పీ జె.బాబు ప్రసాద్ అభినందించారు.



## విద్యార్థులందరూ మంచి మార్కులు సాధించాలి: నాగమహేశ్వరి..



**వెలుగోడు ఫిబ్రవరి 13 పల్లె వెలుగు** వెలుగోడు మండలం వెల్పనూరు గ్రామంలో స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహమును జిల్లా ఫారెస్ట్ అధికారిణి నాగమహేశ్వరి తనుకు చేశారు. హాస్ట ల్లో ఉన్న వసతులపై ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి మంచి మార్కులతో అందరూ ఉత్తీర?త సాధించవలసినదిగా కోరారు విద్యార్థులకు ఎగ్జామ్స్ కొరకు కావ లసిన ఎగ్జామ్స్ ప్యాడ్స్ పెన్ను ఇతర పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు వారితోపాటు ఎంపీడీవో పి మధుసూదన్ రెడ్డి, సీనియర్ సహాయకులు నాగన్న, హాస్టల్ వార్డెన్ రాజు, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి గ్రామ నాయకులు శంకర్ రెడ్డి కాంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యలను జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**మల్లవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 13 పల్లె వెలుగు** రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి గురువారం నరసాపురం మండలం మల్లవరం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే గ్రౌండ్ ట్రూత్నింగ్ పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందరరేగా రైతులతో ఆయన మాట్లాడారు. అధికారులు ముందుగా మీకు నోటీసులు ఇచ్చారా, సర్వే పనులు ఎలా జరుగుతున్నాయి అని అడిగి తెలుసుకుని, పలు సూచనలు తెలిపారు. సంబంధిత అధికారులు భూ యజమానులకు ముందుగా నోటీసులు అందజేసి వారి సమక్షంలో వారి సలహాలు ప్రకారమే రీ సర్వే పనులను చేయాలని ఆదేశించారు. భూమి విషయంలో దీరెకాలికంగా ఉన్న భూ సమస్యలను జిల్లా అధికారులు ద ృష్టికి తీసుకువచ్చి సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రీ సర్వేను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఓఎస్ ఎం.ఏ.కరుణ్ కుమార్, రీ సర్వే డి.టి వి.కిషోర్, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణిగా డా.సి.ఉమా గౌరీ

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు.ఫిబ్రవరి 13:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణిగా నియమితులైన డా సి ఉమా గౌరి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ %చ% జిల్లా మేజిస్ట్రేట్ గౌతమ్ పోట్రు ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.



## ఆయిల్ ఫామ్ సాగు రైతులకు డ్రిప్ సౌకర్యం కల్పించండి


### నిర్దేశించిన పండ్ల తోటల విస్తరణ లక్ష్యాన్ని చేరుకోండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 13 .పల్లె వెలుగు** :జిల్లాలో 400 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు చేసుకుంటున్న రైతులను ప్రోత్సహిస్తూ డ్రిప్ సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత కంపెనీల ప్రతినిధులు, అధికారులను సూచించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాలులో ఆయిల్ ఫామ్ సాగు, పండ్ల తోటలు విస్తరణ, డ్రిప్ సౌకర్యం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, ఏపీఎంఐపీ పిడి సత్యనారాయణ, హార్టికల్చర్ అధికారులు, తుమ్మల, పతాంజలి, నవభారత్, తదితర కంపెనీల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 400 హెక్టార్ల ఆయిల్ ఫామ్ సాగుకు గాను 362 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు అయిందని నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేస్తూ ఆయిల్ ఫామ్ సాగు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ముందస్తుగా ఒప్పందం కుదుర్చుకున్న తుమ్మల, పతంజలి, నవభారత్ తదితర కంపెనీలు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయడంతో పాటు బిందు సేద్యం పరికరాల ఏర్పాటుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం కూడా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తోందన్నారు. ఇందుకు సంబంధించి ఆయిల్ ఫామ్ విత్తనాల నర్సరీలను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ పంట కాపుకు వచ్చేంతవరకు అంతర్ పంటలు వేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు బిందు సేద్యం పరికరాలను 90 శాతం రాయితీతో ప్రభుత్వం ఇస్తుందన్నారు.పండ్ల తోటల విస్తరణలో భాగంగా ఈ ఏడాది నిర్దేశించిన 752 హెక్టార్ల లక్ష్యానికి గాను 300 హెక్టార్లు మాత్రమే చేశారని మిగిలిన 452 హెక్టార్లలో లిల్లీ, జాజి, విరజాజి, కనకాంబరం, మల్లె తదితర పూల తోటలతోపాటు వాణిజ్య పంటల విస్తీరా?న్ని కూడా చేపట్టి లక్ష్యాన్ని మార్చి 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఉద్యాన శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాస్మిన్ ఆయిల్, రోజు వాటర్, అగర్ బత్తి, మిరప, పసుపు, పనస, మ్యాంగో చిల్లి, బనానా తదితర చిన్న చిన్న యూనిట్ల తయారీకి ఒక్కో ఉద్యాన అధికారి ఒక్కో అంశాన్ని ఎంపిక చేసుకొని వాల్యూ అడిషన్ జత చేసి ప్రాజెక్టు రూపకల్పనకు ఉత్సాహంతో పని చేయాలన్నారు.జిల్లాలో 7 వేల హెక్టార్లలో డ్రిప్పు పరికరాల లక్ష్యానికి గాను 4వేల హెక్టార్లు రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారని మిగిలిన 3 హెక్టార్ల లక్ష్యాన్ని మార్చి నెలాఖరులోగా సాధించాలని కలెక్టర్ ఏపీఎంఐపి పిడిని ఆదేశించారు. 400 హెక్టార్లలో 459 మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని సాగు రైతులందరికీ బిందు సేద్యం పరికరాలు ఖచ్చితంగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం 2025 ఉద్యాన శాఖ డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు.




## మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు

### నగరపాలక మేనేజర్ ఎన్.చిన్నరాముడు

**కర్నూలు పల్లె వెలుగు. .** నగరంలో అవసరమైన చోట్ల మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కార్యాలయ మేనేజర్ ఎన్.చిన్నరాముడు అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో ఆయనను 29వ వార్డు వెంకటేశ్వర నగర్ వాసులు, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కలిశారు. ఆంజనేయ స్వామి గుడి వెళ్ళే రహదారిలో మురుగు కాలువలు లేక మురుగునీరు రహదారిపైకి వస్తుందని వారు మేనేజర్ ద ృష్టికి తీసుకొచ్చారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాసరావు, స్థానికులు సులోచనమ్మ, పద్మ, జయలక్ష్మి, రాజు, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీలో చేరిన సత్తిరాజు స్వామి

### -రాష్ట్ర అధ్యక్షులు పల్లా చేతుల మీదుగా పార్టీలో చేరిక



**విజయవాడ చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 13 పల్లె వెలుగు.** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ పోటీ నుండి విరమించుకున్న రాజోలుకు చెందిన సత్తిరాజు స్వామి తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం నాడు ఎమ్మెల్సీ నామినేషన్ విత్ డ్రా చేసుకున్న అనంతరం స్వామి తన మిత్రులతో కలిసి విజయవాడకు వచ్చి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కలిశారు. సత్తిరాజు స్వామికి పల్లా శ్రీనివాసరావు పసుపు కండువా కప్పి తెలుగుదేశంలో చేర్చుకున్నారు. టీడీపీలో కష్టించి పని చేసే ప్రతి నాయకుడికి తగిన గుర్తింపు ఉంటుందని పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

**అచ్చన్నను మర్యాదపూర్వకంగా కలిసిన స్వామి** రాజోలుకు చెందిన ప్రముఖ న్యాయవాది సత్తిరాజు స్వామి అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ పిలుపు మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ పోటీ నుండి విరమించుకున్నందుకు సత్తిరాజు స్వామిని అచ్చెన్న నాయుడు అభినందించారు. టీడీపీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ల సతీష్ బాబు, టీడీపీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, బిజెపి నాయకులు ఉపద్రష్ట నాగార్జున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బేతంచెర్ల పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు.



**బేతంచెర్ల ఫిబ్రవరి 13 పల్లె వెలుగు.** బేతంచెర్ల పట్టణంలోని కాలనీలకు వచ్చే వేసవిని ద ృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి తెలిపారు .గురువారం పట్టణంలోని సంజీవ నగర్, జంగాలపేట కాలనీలను ఆయన సందర్శించారు. కాలనీలలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య ఎక్కువగా ఉందని 15 రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని తెలిపారు.దీంతో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి కు విన్నవించారు. ఇందులకు స్పందించిన నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కాలనీవాసుల తాగునీటి ఇక్కట్లను తీర్చేందుకు, యుద్ధ ప్రాతిపదికన బేతంచెర్ల పట్టణంలోకి వస్తున్న, గోరుకల్లు రిజర్వాయర్ పైప్ లైన్ నుంచి, గులాయి వద్ద ఉన్న గ్రౌండ్ లెవెల్ ట్యాంక్ కు కనెక్షన్ ఇచ్చే పనులను, నగర పంచాయతీ సిబ్బందితో ప్రారంభించారు. నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడం వలన సంజీవ నగర్, జంగాలపేట కాలనీలోని ప్రజలకు తాగునీటి సమస్య తీరనుంది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు యు గ్రంటు రాజు, పిక్కిలి మనోహర్ నాయుడు, నిరంజన్, సాయి కిరణ్, మహేంద్ర నాయుడు, టైలర్ ఆనంద్, నాగరాజు, రంగనాయకులు, నక్క శీను, రమణ, సంజీవ్ రామ్, సీమంతం నాయుడు, యాదరాళ్ల శీను, సామ్రాట్, సంజీవ నగర్ వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కలిశం ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు గౌతమ్

**పల్లె వెలుగు. .ఫిబ్రవరి 13 డోన్** పట్టణం లో శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా మందిరం విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా కలిశం ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి తనయులు యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 13 .పల్లె వెలుగు.:** పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు 15 మంది లబ్ధిదారులకు 17 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది .ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందరరేలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 15 మందికి వచ్చిన 17 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.





## మహిళ ఉద్యోగుల జేఏసీ చైర్ పర్సన్ గా అరుణ,



**ఆత్మకూరు ఫిబ్రవరి 13 పల్లె వెలుగు.** ఆత్మకూరు డివిజన్ అన్ని శాఖల మహిళ ఉద్యోగుల జేఏసీ చైర్ పర్సన్ గా డిప్యూటీ తహశీల్దార్ కే,అరుణ ఎంపికయ్యారు, నంద్యాల జిల్లా ఆత్మకూరు డివిజన్ మహిళ ఉద్యోగుల నూతన జేఏసీ కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ఈ కమిటీలో ఆత్మకూరు డివిజన్ చైర్ పర్సన్ ఆర్డీవో కార్యాలయం డిప్యూటీ తహశీల్దార్ అరుణ, వైస్ చైర్మన్ గా పాములపాడు ఏపీవో విమలమ్మలతో పాటు సుజిత, మల్లేశ్వరి, రమాదేవి, అలివేలు మంగమ్మ, శ్రీలత, విజయలక్ష్మి, భాగ్యమ్మలను, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ సందరరేగా చైర్ పర్సన్ అరుణ మాట్లాడుతూ ఆత్మకూర్ డివిజన్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా తనను ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు, తనపై ఎంతో నమ్మకంతో ఎన్నుకున్న ఉద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యల కోసం పోరాడుతూ నిరంతరం అందుబాటులో ఉండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు, అన్ని శాఖలలో పని చేస్తున్న మహిళ ఉద్యోగుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని మహిళా ఉద్యోగులంటే చిన్న చూపుగా చూస్తే సమాజానికి బుద్ధి చెప్పేలా మహిళా ఉద్యోగులకు అండగా నిలుస్తానని అన్నారు, మహిళ ఉద్యోగుల రక్షణ భద్రతకు ముందుండి పోరాడుతానని అన్నారు, ఆత్మకూర్ డివిజన్ చైర్ పర్సన్ గా అరుణ ఎన్నిక పట్ల ఉద్యోగులు హర్ష వ్యక్తం చేస్తు ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు,



# మిర్చి రైతులకు కనీస మద్దతు ధర క్వింటాల్ 25 వేల రూపాయలు ఇవ్వాలి...

## ఏపీ రైతు సంఘం డిమాండ్

## రైతులందరికీ పంటల బీమా వర్తింప చేయాలి

**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 13 .పల్లె వెలుగు.** మిర్చి ధరలు రోజురోజుకు పడిపోతున్నాయని ప్రైవేట్ వ్యాపారస్తులు మిర్చి రైతులను నిలువుగా దోపిడీ చేస్తున్నారని గత నెలలో ఉన్న క్వింటాల్ మిర్చి ధర 25 వేల నుంచి 11 వేలు లేక12 వేలకు ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే క్వింటాల్ 25 వేల రూపాయలతో కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ. రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి టి .వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఒకవైపు గజ్జి బింగి ,నల్లి తెగుళ్ల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిని ఎకరాకు 4 లేక 5క్వింటాళ్లు కూడా పంటలు రావడంలేదని అన్నారు. రైతులు ఎకరాకు 1,20,000 నుంచి 1,50,000 వేల రూపాయల దాకా పెట్టుబడులు పెట్టారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర వడ్డీకి అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న రైతులకు నిరాశ మిగిలిందన్నారు. కౌలు రైతులు అదనంగా ఎకరాకు 30000 వేల రూపాయలు కౌలు చెల్లిస్తున్నారని పంటలు సరిగా రాక గిట్టుబాటు ధరలు లేకపోవడంతో గత సంవత్సరంలో 15 ఎకరాలు మిర్చి పంట సాగు చేశానని నష్టాలతో అప్పులు పెరిగిపోయి ఈ సంవత్సరం మిర్చి సాగు చేయలేదని పారుమంచాల మండలం తూడు చర్ల గ్రామంలో రైతు సంఘం నాయకులు మిర్చి రైతులను కలిసిన సందరరేగా మద్దిలేటి , లక్ష్మన్నఅనే రైతులు తన బాధలు చెబుతూ కంటతడి పెట్టా రన్నారు. మామూలు పంటలు గిట్టుబాటు కావడం లేదని వాణిజ్య పంటల వైపు రైతుల ద ృష్టి మల్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటిస్తున్నారు .కానీ వాణిజ్య పంటలు వేసి నష్టపోతున్నటువంటి రైతులను ఆదుకునేటువంటి ప్రయత్నం చేయటం లేదు. పెట్టుబడి సాయం 20,000 ఇస్తానని ఎన్నికల అనంతరం సంవత్సరకాలం పూర్తి అవుతున్న రైతులకు పెట్టుబడి సాయం అందించలేకపోయాడని రైతు నాయకులు విమర్శించారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ మార్కెట్ యార్డ్ ల ద్వారా క్వింటాల్ 25 వేల రూపాయలతో కొనుగోలు చేయాలని నష్టపోయిన మిర్చి రైతులందరికీ పంటల బీమా వర్తింపజేయాలని రైతు నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర బడ్జెట్పై మంత్రులు కొలుసు పార్థసారధి పయ్యావులకేశవ్ అధికారులతో సమావేశం



**అమరావతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 13 పల్లె వెలుగు.** రాష్ట్ర బడ్జెట్ కూర్పుపై గ ృహనిర్మాణం సమాచార శాఖ మంత్రి కొలుసు.పార్థసారధి ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులతో సమావేశం నిర్వహించారు వచ్చే అసెంబ్లీ సమావేశాలలో 2025-26 బడ్జెట్ ను ప్రవేశపెడుతున్న సందరరేగా.. గత 4 రోజుల నుండి బడ్జెట్ పై పయ్యావుల కేశవ్ గారు అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం రాష్ట్ర గ ృహనిర్మాణం సమాచార పౌర సంభంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి గ ృహా నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి అజేయ్ జైన్ , గ ృహా నిర్మాణ సంస్థ మేనేజంగ్ డైరెక్టర్ రాజబాబు, ఇతర అధికారులతో ఆర్థిక మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ సమావేశం అయి నిధులు కేటాయింపులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కేటాయింపులపై మంత్రులు అధికారులతో సమీక్ష నిర్వహించారు..



# ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలి..



**సజావుగా, ప్రశాంతవాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి.. పోటీలో ఉన్న అభ్యర్థులతో సమావేశం.. సమావేశంలో పాల్గొన్న ఎన్నికల పరిశీలకురాలు కె. సునీత, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**


**ఏలూరు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి, 13:.పల్లె వెలుగు.** ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికకు సంబంధించి గురువారం ఏలూరు కలెక్టరేట్ లో ఎన్నికల పరిశీలకురాలు కె. సునీత సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోటీల్లో నిలిచిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి తు.చ. తప్పకుండా పాటించాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థుల ప్రచారంకోసం అవసరమైన అన్ని అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి యంత్రాంగం చేసిన ఏర్పాట్లను, సూచనలను అభ్యర్థులకు ఆమె వివరించారు. ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చన్నారు. టి.వి., ఇతర సోషల్ మీడియా తదితర మాధ్యమాల్లో ప్రచారం నిమిత్తం మీడియా సర్టిఫికేషన్ మోనాటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ఫిబ్రవరి, 27వ తేదీ గురువారం జరిగే



పోలింగ్ ప్రక్రియ అంతా సజావుగా జరిగేందుకు అభ్యర్థులు అందరూ సహకరించాలన్నారు. ఈనెల 27వ తేదీ ఉదయం 8 గం. నుంచి సాయంత్రం 4 గం. వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో 3,14,984 మంది తమ ఓటుహక్కును వినియోగించుకుంటారన్నారు. ఇందుకోసం 456 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి 1,83,347 మంది పురుషులు, 1,31,618 మంది మహిళలు, 19 మంది ట్రాన్స్ జండర్ లు ఓటుహక్కు కలిగియున్నార న్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే నివ ృత్తి చేయడానికి తాము అందుబాటులో ఉంటామన్నారు. అదే విధంగా టోల్ ఫ్రీ నెం. 1950 కు ఫిర్యాదులు తెలియజేయవచ్చున్నారు. సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఎమ్మెల్సీ ఎన్నికల పోటీల్లో ఉన్న పలువురు అభ్యర్థులు పాల్గొన్నారు

## రీ సర్వే గ్రామసభలలో స్వీకరించిన అర్జీలను త్వరతగతిన పరిష్కరించాలి జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**నరసాపురం: చీప్ బ్యూరో ఫిబ్రవరి13, పల్లె వెలుగు** రెవిన్యూ సదస్సులు, రీ సర్వే గ్రామ సభలలో స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు గురువారం ఆర్డీవో కార్యాలయంను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఆర్డీవో ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పి జి ఆర్ ఎస్, గ్రామ రెవిన్యూ సదస్సులు, రీ సర్వే 22-ఏ ఇళ్ల స్థలాలు క్రమబద్ధీకరణ అంశాలపై ఆర్డీవో, పాలకొల్లు, పోడూరు, నరసాపురం, మొగల్తూరు, తహసిల్దారులతో సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు నమోదు మరియు రీ సర్వే 22-ఏ ఇళ్ల స్థలాలు క్రమబద్ధీకరణ అంశాలపై సమీక్షించి ఆయా అంశాలకు సంబంధించి త్వరితగతిన పురోగతి సాధించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పెండింగ్ ఉన్న ఫైల్స్ అన్ని సకాలంలో పూర్తి చేయాలని ఆర్డిఓ, తహసిల్దార్లు, సంబంధిత సిబ్బందికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో ఆర్డిఓ దాసిరాజు, తహసిల్దార్లు నర్సాపురం టి.రాజేశ్వరి, పాలకొల్లు వై.దుర్గా కిషోర్, పోడూరు సయ్యద్ మౌలానా పజిల్, మొగల్తూరు కే.రాజకిషోర్, సిబ్బంది, పాల్గొన్నారు.



# అజంతా వైన్స్ షాప్ నుప్రారంభించిన జై గౌడ సేన అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్

**పాములపాడు ఫిబ్రవరి 13 .పల్లె వెలుగు.**

పాములపాడులో గట్టు.శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అజంతా వైన్స్ షాప్ ను జై గౌడ సేన జాతీయ అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, గౌడ సంఘాల నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది.
ఈ సందరరేగా జై గౌడ సేన జాతీయ అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు సూర్యనారాయణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గట్టు శంకర్ గౌడ్ లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌడ కులస్తుల అభివ ృద్ధి కొరకు రిజర్వేషన్ల ప్రకారం, ఈ బ్రాండ్ షాపులను మాకు కేటాయించడం జరిగిందని అన్నారు. నంద్యాల




జిల్లాలోని, పాములపాడు మండలంలో కొందరు చోటా-మోటా నాయకులు మా గౌడ కులస్తులకు వచ్చిందనే కక్షతో లైసెన్సులు రాకుండా అడ్డుకోవడం, ఇక్కడ వైన్ షాపు పెట్టకూడదు, అక్కడ పెట్టకూడదని అని బెదిరింపులకు గురి చేయడము చాలా దుర్మార్గమన్నారు. పూర్వం నుండి గీత కార్మికులుగా , కులవ ృత్తినీ చేస్తూ వస్తున్న మా గౌడ కులస్తులు, ప్రభుత్వాలకు ఆదాయాన్ని తెచ్చి పెడుతున్నారని అన్నారు.

మేము కూడా తెలుగుదేశం పార్టీ అభివ ృద్ధి కొరకు ఓట్లు వేసి గెలిపించామని, మాకు దౌర్జన్యపరుల నుండి రక్షణ కల్పించాలని అన్నారు. ఇటువంటి వ్యవహారాలు జరగకుండా నంద్యాల ఎంపీ, స్థానిక ఎమ్మెల్యే దౌర్జన్యం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని, గౌడ కులస్తుల అభివ ృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకులు వేంపెంట కంభం. మోహన్ గౌడ్, నాగేంద్ర గౌడ్, ఎల్లా గౌడ్, ప్రవీణ్ గౌడ్, లచ్చ గౌడు, నాగేంద్ర గౌడు, ఇతర రాష్ట్ర, జిల్లా, మండల గౌడ సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, అజంతా వైన్స్ షాప్ ప్రారంభోత్సవానికి రావడం జరిగింది.

# బూరుగుగూడెం 100 కుటుంబాలు వై.సీ.పీ వీడి మంత్రి కొలుసు పార్థసారధి ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక



**నూజివీడు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 13 పల్లె వెలుగు** నూజివీడు నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు..రానున్న 3 సంవత్సరాల్లో అమరావతిలో దేశంలో ఎక్కడా లేని రాజధాని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్ ఆర్ధిక సహాయంతో దేశంలోనే నెంబరు 1 రాజధానిని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వమని తెలిపారు చాట్రాయి మండలం బూరుగు గూడెం గ్రామ టిడిపి నాయకులు రాష్ట్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు, కూటమి ప్రభుత్వం యొక్క అభివృద్ధి సంక్షేమం, కూటమి ప్రభుత్వం పై నమ్మకంతో గ్రామంలో సుమారు 100 మంది కుటుంబాల వారు వై.ఎస్.ఆర్ పార్టీకి చెందిన కుటుంబ సభ్యులు టిడిపి సభ్యత్వం తీసుకొని పార్టీ లో జాయిన్ అవ్వడం జరిగింది...సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధికి గ్రామస్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు ,ఘన స్వాగతం పలికారు. గ్రామంలో రాములు వారు, ఆంజనేయ స్వామి వారి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి గారు దారి మధ్యలో వేంచి ఉన్న మహిళలు, నాయకులు కార్యకర్తలతో మాట్లాడుతూ వారి నుండి సమస్యలు అలకిస్తూ తక్షణ పరిస్కార మార్గం చూడాలని అధికారులకు ఆదేశించారు. చిత్త శుద్ధితో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రిసంకల్పానికి మనమందరం సహకరించాలని కోరారు.. లిరాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి సంక్షేమం కోసం రోజుకి 14 గంటలు కష్టపడుతున్న ముఖ్యమంత్రికి టిడిపి సభ్యులంతా అండగా ఉండాలని,రానున్న ఎమ్.ఎల్.సి ఎన్నికల్లో కూటమి అభ్యర్ధి రాజేంద్రప్రసాద్ ని భారీ మెజార్టీతో గెలిపించి బహుమతిగా ఇవ్వాలని అన్నారు.. భావి తరాల అభివృద్దే అజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం,, ప్రపంచ దేశాలన్నీ పర్యటించి సాంకేతికను నూతన విధానాలన్ని జోడించి రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి అన్నారు... త్వరలో చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గ ప్రజల త్రాగు సాగు నీటి కష్టాలు త్వరలో తీరుస్తామన్నారు..అలాగే గొప్ప విజన్ ఉన్న యువనాయకులు నారా లోకేష్ బాబు అన్నారు, ఎంతో అనుభవం చిత్త శుద్ధి ఉన్న మన నాయకుడు సీఎం పై ఉన్న నమ్మకంతో వేల మంది వై.ఎస్.ఆర్ పార్టీ నాయకులు మన టిడిపి పార్టీలో జాయిన్ అవుతున్నారని అన్నారు రైతుల నుండి ధాన్యం కొన్న 48 గంటల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం మాది అన్నారు ప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.. ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు... ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 5 ప్రధాన అంశాలపై చంద్రబాబునాయుడు సంతకాలు చేశారని, వాటిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారన్నారు...ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.





## వీఆర్వోలు ఆర్ ఐ , సర్వేయర్ జిల్లా కలెక్టర్ మెమోలు జారీ

**కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 13 పల్లె వెలుగు** ఐ వి ఆర్ ఎస్ ఇంట్రాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సర్వీసెస్ ద్వారా దరఖాస్తుల నుంచి సేకరించిన సమాచారం మేరకు భూములకు సంబంధించిన మ్యుటేషన్ దరఖాస్తులను సిఫారసు చేయడానికి వైయస్సార్ జిల్లాలో పనిచేస్తున్న కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు 15 మంది వీఆర్వోలు 2 రెవిన్యూ ఇన్స్పెక్టర్లు3 సర్వేయర్లు డబ్బులు కోరి యున్నారని అనే అభియోగాలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది ఈ విషయంపై కడప జిల్లా కలెక్టర్ సంబంధిత ప్రభుత్వ ఉద్యోగులకు వారి ఉద్యోగ బాధ్యతలను సవ్యముగా నిర్వర్తించునట్లు హెచ్చరించుచు తదుపరి ఇటువంటి అభియోగాలు మళ్ళీ నమోదైనచో శాఖపరమైన చర్యలు తీసుకోబడునని మెమోలు జారీ చేయడం అయినది.

## వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.

### ఎమ్మెల్యే గిత్త జయసూర్య.




**నందికొట్కూరు ఫిబ్రవరి 13 పల్లె వెలుగు** వేసవి సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక బద్దంగా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అధికారులకు ఆదేశించారు. గురువారం పట్టణంలోనే మండల అభివృద్ధి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన త్రాగు నీటి ఎద్దడి పై నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య గ్రామాల్లోని నీటి వసతుల పైన, నీటి సమస్య తలెత్తే సమస్యత్మమైన గ్రామాల వివరాలను ఆరా తీశారు. నేడు విపరీతమైన ఎండలు రాబోయే వేసవి కాలంలో గ్రామాల్లో త్రాగు నీటి సమస్య పై ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తూ ముందస్తు చర్యలు చేపట్టి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ, వివిధ మండలాల ఎంపీడీవోలు, సుబ్రహ్మణ్యం శర్మ, చంద్రశేఖర్, గోపికృష?, దశరథ రామయ్య, మరియు యువోపిఆర్డీలు, ఆర్డబ్ల్యుసి ఏఈ,ఇంజనీర్లు మున్సిపల్ డిఇ తదితరులు పాల్గొన్నారు.




# మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు

**రాయదుర్గం మై హోంలో హైడ్రామా**

**కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు**

**విజయవాడ.. గన్నవరంలో టెన్షన్ టెన్షన్**

**వైసీపీ గరం గరం .. పోలీసులు అప్రమత్తం**

**కృషా?జిల్లాలో 144 సెక్షన్ అమలు**

**విజయవాడ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 13పల్లె వెలుగు** గన్నవరం టిడిపి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పోలీసులకు చిక్కాడు. హైదరాబాద్ రాయదుర్గంలోని మైహెూం భుజాలో గురువారం ఉదయం ఏపీ పోలీసులు కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో వంశీని అరెస్ట్ చేసి గచ్చిబౌలి నుంచి ఔటర్ రింగురోడ్డు మీదుగా విజయవాడ తరలించారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి వంశీ బెదిరించినట్లు పోలీసుల ఆరోపణ. టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో తనను బెదిరించి తప్పుడు వాంగ్మూలం ఇప్పించారని సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద వంశీని పోలీసులు అరెస్టు చేశారు. వంశీని అరెస్టు చేస్తున్నట్లు ఆయన భార్యకు పోలీసులు నోటీసు ఇచ్చారు. వల్లభనేనిపై బీఎన్ఎస్ సెక్షన్లు 140(1), 308, 351(3), రెడ్‌విత్ 3(5) కింద కేసులు నమోదయ్యాయి. వల్లభనేని వంశీ ప్రస్తుతం పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నారు. ఏపీలోని గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో వంశీని ఏ 71గా పోలీసులు చేర్చారు. బాపులపాడు మండలం ఆరుగొలనులో టీడీపీ నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు దుకాణాలను అక్రమంగా కూల్చివేసిన కేసులో వంశీ ఏ2గా ఉన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలులో ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుపై హత్యాయత్నం కేసు, గన్నవరం మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కాసరనేని రంగబాబుపై



దాడి కేసు, హనుమాన్ జంక్షన్‌లో నకిలీ ఇళ్ల పట్టాల కేసుల్లో వంశీ నిందితుడిగా ఉన్నారు. పట్టించిన సెల్ డేటా.. కెమెరా పుటేజీ గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాల యంపై దాడి కేసులో వల్లభనేని వంశీ సహా మొత్తం 88 మందిపై కేసు నమోదైంది. పార్టీ కార్యాల యంలో పని చేస్తున్న సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వంశీ దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 20న తీర్పు రానుంది. ఈ సమయంలోనే నాలుగు రోజుల కిందట సత్యవర్ధన్ ఈ కేసుతో తనకు ఏ సంబంధం లేదని కోర్టులో అఫిడవిట్ ఇచ్చారు... కావాలని పోలీసులే బలవం తంగా సాక్షి సంతకం పెట్టించారని పోలీసుల నుంచి రక్షణ కల్పించాలని కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి బెదిరించి ఫిర్యాదు వెనక్కు తీసుకొనేలా వంశీ భయపెట్టారని పోలీసులు గుర్తిచారు. సత్యవర్ధన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. సెల్‌ఫోన్ సీడీఆర్ .. ఆడియోలు పోలీసులకు దొరికాయి. సత్యవర్ధన్ ను కులం పేరుతో బెదిరించి.. కిడ్నాప్ పాల్పడ్డట్టుగా పోలీసులు తేల్చారు. సత్య వర్ధన్‌ను ఆ రోజు వంశీ అనుచ రులు కారులో కోర్టుకు తీసుకువచ్చినట్లు సీసీ ఫుటేజీ లో గుర్తించారు. దీంతో వంశీ సహా మరో అయిదుగురిపై కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుతో ఇక వంశీ అరెస్టు అనివార్య మైంది ఈ రోజు తెల్లవారుజామున హైదరాబాద్‌కు వచ్చిన విజయవాడ పటమట పోలీసులు.. రాయదుర్గం పోలీసుల సహకారంతో రాయదుర్గంలోని మైహెూం భుజాలో అరెస్ట్ చేశారు.. అరెస్ట్ సందర్భంగా పోలీసులతో వంశీ తీవ్ర వాగ్వాదానికి దిగారు. ముందస్తు బెయిల్ కేసు కోర్టులో ఉండగా.. తనను ఎలా అరెస్ట్ చేస్తారంటూ పోలీసులతో వాదించారు. ఇది ఆ కేసు కాదు.. మరో కేసు అంటూ.. పోలీసులు వంశీని అరెస్ట్ చేశారు. ఇంతలో డ్రెస్ మార్చుకుని వస్తానని తన రూమ్ లో కి వెళ్లిన వంశీ తనను పోలీసులు అరెస్టు చేస్తున్న సమాచారాన్ని పార్టీ కార్యకర్తలు అందించారు. హైదరాబాద్ వైసీపీ నేతలు, మీడియా ప్రతినిధులు రామదుర్గం చేరుకున్నారు. ఇక ఏపీ పోలీసులు వంశీని అదుపులోకి తీసుకుని హుటాహుటిన ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా విజయవాడకు తరలించారు.

**వైసీపీ అగ్గిమీద గుగ్గిలం** వంశీ అరెస్ట్ తో కృషా?జిల్లాలో టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొంది. విజయవాడ, గన్నవరంలో వంశీ అనుచర వర్గం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇక వైసీపీ ఈ అరెస్టును ఖండించింది. కూటమి సర్కారు కక్ష సాధింపుచర్యగా అభివరి?ంచింది. ఇందులో భాగంగా... మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అక్రమ కేసులో పోలీసులు అరెస్ట్ చేశారని.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ లో ఉన్నారని తెలిపింది. ఇటీవల టీడీపీ ఆఫీస్ పై దాడి ఫిర్యాదును సత్యవర్ధన్ వెనక్కి తీసుకున్నాడని తెలిపింది. అయినప్పటికీ వంశీని కూటమి నేతలు టార్గెట్ చేశారని.. మరో అక్రమ కేసు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపింది. ఈ సందరరేగా... ఈ కక్ష పూరిత రాజకీయాలు ఇంకెన్నాళ్లు చంద్రబాబు అని ఎక్స్ వేదికగా వైసీపీ ప్రశ్నించింది. కృషా?జిల్లా పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఎలాంటి ఉద్రిక్త వాతారణాన్ని నివారించే చర్యలు చేపట్టింది. ఈ మేరకు కృషా?జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ విధించారు. జిల్లా ఎస్పీ గంగాధరరావు.. తన సిబ్బందిని అలెర్ట్ చేశారు.

## మాజీ మంత్రి ఆళ్ల నాని సీఎం సమక్షంలో టిడిపిలో చేరిక



**ఉండవల్లి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 13 పల్లె వెలుగు** మాజీ మంత్రి ఆళ్ల నాని టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. టిడిపి కండువా కప్పి ఆళ్ల నానిని సీఎం చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరినందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సందరరేగా నాని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మంత్రి పార్ధసారథి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, సీనియర్ నేత సుజయ్ కృష? రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఒఆర్ యాక్ట్ ప్రకారం నోటీసు లు ఇవ్వకుండా మ్యుటేషన్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

**భూమిని చూసి విచారణ చేసిన తర్వాతే మ్యుటేషన్ చేయాలి**

**నిబంధనల ప్రకారం మ్యుటేషన్, సర్వే ప్రక్రియలు జరగాలి**

**ప్రతి మ్యుటేషన్ ఫైల్ ను కలెక్టరేట్ కు తెప్పించుకుని వెరిఫై చేయాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, పల్లె వెలుగు** . యాక్ట్ ప్రకారం నోటీసు లు ఇవ్వకుండా మ్యుటేషన్ చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తహశీల్దార్లు ను హెచ్చరించారు..

కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సబ్ కలెక్టర్, ఆర్డీవో లు, తహశీల్దార్లు, సర్వేయర్లతో మ్యుటేషన్ లకు సంబంధించి నిర్వహించాల్సిన చర్యలు,పాస్ బుక్ ఇచ్చినపుడు వినియోగదారు రుసుము కాకుండా ఏదైనా అదనపు చార్జీలు చెల్లించారా, ఫీల్డ్ విజిట్ చేశారా, నోటీసులు ఇచ్చారా అనే అంశాలపై ప్రజల నుండి తీసుకున్న ఫీడ్ బ్యాక్ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం మ్యుటేషన్, సర్వే ప్రక్రియలు జరగాలన్నారు. %=ూ=% యాక్ట్ ప్రకారం మ్యుటేషన్ చేసేటపుడు సంబంధించిన సర్వే నెంబర్ లోని పట్టాదారులకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వడం తో పాటు, పబ్లిక్ నోటీసు కూడా ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు..నోటీస్ లు ఇచ్చిన తర్వాత పొసెషన్ లో ఉన్నారా, ప్రభుత్వ భూమా, పట్టా భూమా అనే వివరాలను వీఆర్వో ఫీల్డ్ ఎంక్వైరీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..వెబ్ ల్యాండ్ లో అన్ని రికార్డులను సరిచూసుకొని, సక్రమంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తరువాత మాత్రమే మ్యుటేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలా చేయకపోతే తహసీల్దార్లే బాధ్యత వహించాలని కలెక్టర్ తెలిపారు. నెలకు వీఆర్వో కు రెండు లేదా మూడు దరఖాస్తులు మాత్రమే వస్తాయి, అవి కూడా ఫీల్డ్ ఎంక్వైరీ చేయలేరా అని కలెక్టర్ ప్రశ్నించారు..ఫీల్డ్ ఎంక్వైరీ చేయకపోతే చర్యలు తప్పవు అని కలెక్టర్ హెచ్చరించారు. ఆర్డీవోలు వారి స్థాయిలో చెక్ చేసిన తర్వాత, ప్రతి నెలా అన్ని మండలాల నుండి మ్యుటేషన్ ఫైల్స్ ను కలెక్టరేట్ కు తెప్పించుకుని వెరిఫై చేయాలని కలెక్టర్ డి ఆర్ వో ను ఆదేశించారు.. పాస్ బుక్ ఇచ్చినపుడు వినియోగదారు రుసుము కాకుండా ఏదైనా అదనపు చార్జీలు చెల్లించారా, ఫీల్డ్ విజిట్ చేశారా, నోటీసులు ఇచ్చారా అనే అంశాలపై అన్ని మండలాలకు సంబంధించి కలెక్టరేట్ నుండి, ఆర్డీఓ నుండి ఫోన్ చేసి ప్రజలతో తీసుకున్న ఫీడ్ బ్యాక్ పై కలెక్టర్ మండల వారీగా తహశీల్దార్ లతో సమీక్షించారు..చాలా వరకు నోటీసులు ఇవ్వలేదని ఫీడ్ బ్యాక్ వచ్చిందని, కొన్ని చోట్ల భూమి చూడ లేదని, ఫీల్డ్ ఎంక్వైరీ చేయని వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆర్డీవో లను ఆదేశించారు..సర్వే కి సంబంధించి కూడా నోటీసులు జారీ చేయకుండా సర్వే చేస్తున్నట్లు ఫీడ్ బ్యాక్ వచ్చిందని, నోటీసులు జారీ చేయకుండా సర్వే ఎలా చేస్తారని కలెక్టర్ మండల సర్వేయర్ లను ప్రశ్నించారు...సర్వే చేసేటపుడు నోటీసులు ఇచ్చి, సర్వే ప్రారంభం లోనూ, సర్వే చేసినపుడు, ఎండింగ్ లో ఫోటోలు కచ్చితంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మండల సర్వేయర్ లు అందరూ కచ్చితంగా అన్ని గ్రామాలు విజిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్ట్ గా జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను సవాలుగా తీసుకుని నిబంధనల ప్రకారం పరెాక్ట్ గా చేయాలని కలెక్టర్ ఆదేశించారు..



నలుగురైదుగురు వీఆర్వో లు, విలేజ్ సర్వేయర్లు పాసు బుక్కులు ఇచ్చేటపుడు, సర్వే కి డబ్బు అడిగారని ఫీడ్ బ్యాక్ వచ్చిందని, వారి నుండి డబ్బు వెనక్కు ఇప్పించి, వారిపై డిస్ప్లినరీ యాక్షన్ కు ఫైల్ రన్ చేయాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్ డి ఓ లను ఆదేశించారు. పదిమందికి సహాయం చేయాలని, ప్రజలకు సేవ చేయాలని, ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితులు రాకూడదని కలెక్టర్ రెవెన్యూ అధికారులకు సూచించారు.. సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి.నవ్య , ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి , డిఆర్ఓ వెంకటనారాయణమ్మ,, కర్నూలు,పత్తికొండ ఆర్డీవోలు, తహసీల్దార్లు, సర్వే శాఖకు సంబంధించిన డిప్యూటీ ఇన్స్పెక్టర్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఎస్సి ర్గీకరణకు వ్యతిరేకంగా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు** ఈరోజు హొళ్లగుంద మండలం వందవాగలి గ్రామంల నుండి భారీ సంఖ్యలో తరలి రావాలి ఫిబ్రవరి 16/ఆదివారం జరుగు మాలల మహాసింహగర్జనను జయప్రదం చేయండి లి మహానాడు%జీూజ% లి ఎమ్మిగనూరు. మాల మహానాడు ఎమ్మిగనూరు %వీ=ూ% కార్యాలయం నందు ఈనెల 16వ తారీకు ఎమ్మిగనూరు %వీ=ూ% ఆఫీస్ ప్రాంగణంలో జరుగు మాలల మహా సింహగర్జన సభను జయప్రదం చేయండి అని పిలుపునిచ్చిన మాల మహానాడు నాయకులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జై భీమ్ సాయిరామ్ ఆదోని డివిజన్ అధ్యక్షుడు బస్సాపురం ఎల్లప్ప వందవాగలి గ్రామ నాయకులు రంగప్ప పర్సప్ప తలారి గంగప్ప లక్ష్మన్న నాగేంద్ర బజారి దుర్గప్ప ఈ సందరరేగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా వర్గీకరణను చేయాలి అని తీర్పునిచ్చిన అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పునకు నిరసనగా, మన వాద పార్టీ కుట్టిన రాజకీయాలను తిప్పి కొట్టడానికి, దళితుల ఐక్యతను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్న ప్రస్తుత ప్రభుత్వానికి , వర్గీకరణ వద్దు ఐక్యతే ముద్దు , అనే నినాదంతో, క్రిమిలేయర్ కు నిరసనగా, ఫిబ్రవరి 16వ తారీకు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణం నందు %వీ=ూ% ప్రాంగణంలో మాల మహా సింహగర్జనను జయప్రదం చేయండి అని ఈ సందరరేగా వారు పిలుపునిచ్చారు. కావున రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి మాలలు తరలివచ్చి మన హక్కుల కోసం మనము మాలల మహా సింహగర్జన సభను విజయవంతం చేద్దాం

# అశేష భక్తజనుల మధ్య శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం





**డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 13** పట్టణంలోని నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ శిరిడి సాయిబాబా నూతన మందిర నిర్మాణంలో శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం అశేష భక్తజనుల మధ్య విశేషంగా జరిగింది. తెల్లవారుజామునే ఆలయ కలేశం ప్రతిష్ట పూజా కార్యక్రమానికి యువ నాయకులు మన్నె గౌతమ్ రెడ్డి ప్రతిష్టించారు. అనంతరం వేద పండితుల మధ్య స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. స్వామివారికి దర్శనం వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరపున అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిధులు శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహెూత్సవ పూజా కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్ర రోడ్డు భవనంల శాఖామంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శాంబాబు, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, కేఈ ప్రతాప్, ఆర్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భూమా విఖ్యాత్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డి, డి ఐ జి కోయ ప్రవీణ్, ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరు కావడంతో వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు.



# బర్డ్ ఫ్లూ వ్యాధిని నివారించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుంది

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విజయనంద్



**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 13,పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం బర్డ్ ఫ్లూ వ్యాధి నివారణకు అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నదని, ప్రజలు వదంతులను నమ్మవద్దని, జిల్లాలలో కోళ్ళు పూడ్చివేత ప్రక్రియ ఎస్ఓపి ప్రకారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్పష్టం చేశారు గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ రాష్ట్ర పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వీడియో కానారేన్స్ లో పాల్గొన్నారు. ఈసందరరేగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు, మూడు జిల్లాల్లో కోళ్ళకు వ్యాపించిన బర్డ్ ఫ్లూ వ్యాధిని నివారించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నదని, దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, చనిపోయిన కోళ్ళను సక్రమంగా పూడ్చిపెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలక్టర్లు, పశు సంవర్ధక శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తి నియంత్రణకై కేంద్ర ప్రభుత్వం కూడా మార్గదర్శకాలను జారీ చేసిందని వాటిని కలక్టర్లకు పంపామని ఆ స్టాండర్డ్ ప్రోటోకాల్ మార్గదర్శకాలను తుఛ తప్పక పాటించాలన్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిని రెడ్ జోన్ గా ప్రకటించి అక్కడ రాకపోకలను, దాణా రవాణాను నియంత్రించాలని స్పష్టం చేశారు. ఒకటి నుండి తొమ్మిది కిలోమీటర్ల పరిధిలో ముందస్తు జాగ్రత్తలను చేపట్టాలని ఈవిషయంలో పశు సంవర్ధక శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సిఎస్ ఆదేశించారు. ఈ విషయంలో ఎక్కడైనా ఏవైనా ప్రసార మాధ్యమాల్లో తప్పుడు వార్తలు ప్రసారం చేసినా వాటిని నమ్మి ఆందోళన చెందవద్దని, అదే సమయంలో అలాంటి వార్తలు, వదంతులు ప్రసారం చేసే వారి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్లకు సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు. బర్డ్ ఫ్లూ సోకిన పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు, ఏలూరు జిల్లా బాదంపూడి, తూర్పుగోదావరి జిల్లా కానూరు మరియు ఎన్టిఆర్ జిల్లా గంపలగూడెం ప్రాంతాల్లోని ఐదు ఫ్రౌల్ట్రీల్లో చేపట్టిన చర్యలను కలక్టర్లను అడిగి తెల్సుకున్నారు. కోళ్ళ ఫారాల యజమానులకు కూడా దీనిపై పూర్తి అవగాహన కల్పించాలని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిన కిలో మీటరు పరిధిని రెడ్ జోన్ గా ప్రకటించిన అక్కడ కోళ్ళు, దాణా రవాణాను పూర్తిగా నియంత్రించడం, ఆపై 10 కి.మీల పరిధిని సర్వైలెన్స్ జోన్ గా ప్రకటించిన మానిటర్ చేయాలని చెప్పారు. చనిపోయిన కోళ్ళను సక్రమంగా పాతిపెట్టేలా చూడాలని దీనిపై ఆయా కోళ్ళ ఫారాల యజమానులకు తగిన అవగాహన కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి క ృష? బాబు మాట్లాడుతూ ఏవియన్ ఇన్ఫ్లూవేంజా అనే ఈవైరస్ రాష్ట్రంలో మనుషులకు సోకినట్టు ఇప్పటి వరకూ రిపోర్టు కాలేదని స్పష్టం చేశారు. అంతేగాక అత్యంత అరుదుగా ఇది మనుషులకు సోకే అవకాశం ఉందని గత ఐదేళ్ళలో ఈవైరస్ దేశంలో మహారాష్ట్ర, హర్యానా, పశ్చిమ బెంగాల్ వంటి 5 రాష్ట్రాల్లో కేవలం నాలుగు కేసులు మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో ఏవియన్ ఇన్ఫ్లూవేంజా ను నిరోధించేందుకు తీసుకున్న కట్టుదిట్టమైన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వివరిస్తూ వేల్పూరు పౌల్ట్రీ నుండి ఒక కిలోమీటర్ పరిధిలో రెడ్ జోన్ గా ప్రకటించడం జరిగిందని, ఒక కిలోమీటర్ నుండి పది కిలోమీటర్ల వరకు ఆరంజ్ జోన్ గా ప్రకటించడం జరిగిందన్నారు. 22 ఆర్.ఆర్.టి బ ృందాలను పశు వైద్యులు, టెక్నికల్ సిబ్బందితో కలిపి ఏర్పాటు చేయడం జరిగిందని, వీరందరూ కోళ్ల పూడ్చివేత పక్రియలో విధులు నిర్వహిస్తున్నారు అన్నారు. వీరందరికీ యాంటీ వైరస్ మెడిసిన్ కూడా అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతానికి పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని ఏ విధమైన ఆందోళన లేదని తెలిపారు. ఆర్ ఆర్ టి బ ృందాలకు మెడికల్ టెస్టు కూడా చేయించడం జరిగిందని. అలాగే జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో 10 కిలోమీటర్ల పరిధిలో సర్వేలెన్స్, మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ వీడియో కానారేన్సో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాను నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ పి.పుందరీ బాబు పాల్గొన్నారు.



# కంపు కొడుతున్న నంద్యాల పద్మావతి నగర్ "మురికి" కాలువలు





## -మురుగునీటి దుర్గంధం తో ప్రజలు, ఇబ్బందులు
## -నిర్లక్ష్యంగా వహిస్తున్న నంద్యాల మున్సిపాలిటీ

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 13 . పల్లె వెలుగు**):నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ మెయిన్ కాలువ లో గత కొన్ని నెలలుగా మురుగు నీరు, చెత్త, కాలువలో నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది, ఈ కాలువల లో మున్సిపాలిటీ వారు చెత్త తీసి నెలలు గడుస్తున్న మళ్లీ తొలగిం చకపోవడం వలన మురుగునీరు ప్రవహించే మార్గం లేక డ్రైనేజీ కాలువ నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పడు ఎలాంటి రోగాల బారిన పడాల్సివస్తుందోనని నంద్యాల ప్రజలు హెూటల్ యజమానులు భయంకు గురవుతున్నారు ,మున్సిపాలిటీ అధి కారులు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,పట్టణంలో నివసించే ప్రజలు 24 గంటలు ఇక్కడే ఉన్న బిర్యానీ హెూటల్స్ టి హెూటల్స్ టిఫిన్ సెంటర్స్ ఇక్కడే ఈ పద్మావతి నగర్ ఏరియాలో ఉండడం హెూటల్ ముందు కాలువల్లో మురుగు నీరు ఉన్నప్పటికీ తమ తలరాతలు ఇంతేనని హెూటల్ యజ మానులు గడుపుతూ వస్తున్నారు. దుర్వాసన వెదజల్లు తుండ టంతో అనేక మందికి వినియోగదారులు రోగాల భారిన పడు తున్నారు. పగలు,రాత్రి తేడా లేకుండా దోమలు దాడి చేస్తుం డటంతో మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడతానేమోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, మురుగునీరు నిండి దోమల వ్యాప్తికి వ ృద్ధి చెందుతుంది,ఈ అస్తవ్యస్త డ్రైనేజీ , చెత్త , తీయకపోవడం కారణంగా స్థానిక హెూటల్ వ్యాపార యజమానులు ప్రతి రోజూ మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నారు. దీంతో రోగాలకు గురవు తున్న పరిస్థితులు దాపరిస్తున్నాయి, హెూటల్ యజమానులు వాపోతున్నారు ,అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం ద ృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి,ఈ అస్తవ్యస్త డ్రైనేజీ కారణంగా స్థానికులు ప్రజలు వినియోగ దారులు ప్రతి రోజూ మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నారు. దీంతో రోగాలకు గురవుతున్న పరిస్థితులు దాపరిస్తున్నాయి,అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం ద ృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా ప్రజలు విషయాన్ని అధికారుల ద ృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి ఎలాంటి స్పందన కనిపించడం లేదు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందడానికి ఈ ఘటనే నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు మురుగు నీరు నిల్వ ఉండకుండా కాలువను శుభ్రం చేయాలని ప్రజలు వ్యాపారస్తులు కోరుతున్నారు.





# డివిజన్ లో కార్పొరేటర్ పర్యటన



**మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 13:** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కాలని వాసుల విజ్ఞప్తి మేరకు పర్యటించడం జరిగింది. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు మరియు మంచినీరు లో ప్రేజర్ వస్తుందని పరిష్కరించాలని కోరారు జలమండలి అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో సత్యమూర్తి, సత్య నారాయణ,సంపత్ రావు,కిషోర్, బ్రమ్మయ్య,రాము,హరికిషన్,దుర్గ దాస్ గౌడ్,రామక ృష?, రత్నబుషం రావు,గోపి,వెంకట సుబ్బయ్య,వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక పంచాయతీ కై గ్రామస్తుల తీర్మానం.

## ప్రతిపాదనలు పంపిన అధికార యంత్రాంగం.

**శిరివెళ్ల :-** స్వాతంత్రం వచ్చి స్వరో?త్సవాల వైపు పయనిస్తున్న భారతావనిలో స్వయం పరిపాలన గ్రామ స్వరాజ్యం ఇంకా కొన్ని గ్రామాలకు అందని ద్రాక్షగా మారింది పెరిగిన గ్రామ జనాభా విస్తరించిన మౌలిక వసతులకు అనుగుణంగా ప్రత్యేక పంచాయతీలకు నోచుకోని పరిస్థితి ఇంకా నెలకొని ఉంది ఈ నేపథ్యంలో తమ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ప్రకటించాలని గ్రామ స్వరాజ్య పరిపాలన తమ గ్రామం నుండే కొనసాగాలని కోరుతూ గ్రామంలోని వార్డు మెంబర్లు ప్రముఖులు గ్రామ ప్రజలు ప్రత్యేక తీర్మానం చేసిన ప్రజా చైతన్యం ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని సిరివెళ్ల మండలం ఇసుక పల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. చెన్నూరు గ్రామ పంచాయతీ మజరా ఇసుకపల్లి గ్రామంలో గ్రామసభలో ప్రత్యేక పంచాయతీ కావాలని గ్రామ ప్రజలు కె పెద్దిరెడ్డి, ఎమ్ లింగయ్య, గ్రామ ప్రజలు చెన్నూరు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ చిట్టిబాబుకు పంచాయతీ సెక్రెటరీ బట్టు కుమార్



తీర్మాన పత్రం అర్జీ రూపంలో అందజేశారు గ్రామంలో 380 రేషన్ కార్డులు 1500 ఎకరాల రెవెన్యూ సాగు 1200 మందికి పైగా జనాభా 900 మంది ఓటర్లు 330 మంది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగిన కూలీలు ఉన్నారని గ్రామ ప్రజల నిర?యం మేరకు గ్రామసభలో వార్డు నెంబర్లు అందరూ కలిసి ఇసుకపల్లి ప్రత్యేక గ్రామ పంచాయతీ గా అధికారులు ప్రకటించాలని తీర్మానించడం జరిగినది. పంచాయతీ సెక్రెటరీ ద్వార శిరివెళ్ల ఎంపీడీఓ గారికి ప్రత్యేక పంచాయతీ తీర్మాన పత్రాన్ని అందజేయగా ఎంపీడీఓ సి,శివ మళ్ళేశ్వరప్ప గారు 2025 ఫిబ్రవరి 13 న నంద్యాల జిల్లా డిపిఓ గారికి మరియు జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదన పత్రాన్ని పోస్టు ద్వారా పంపించినట్లూ కె పెద్దిరెడ్డి పేర్కొన్నారు.

# పారిశుద్ధ్య స్వఛసేవా కార్యక్రమం





**స్వఛ శ్రీశైలంలో భాగంగా పారిశుద్ధ్య స్వఛసేవా కార్యక్రమము**

**క్షేత్రపరిధిలోని పలు ప్రాంతాలలో విస్తృత పారిశుద్ధ్య చర్యలు**

**పారిశుద్ధ్యం కోసం క్షేత్రాన్ని 6 జోన్లు, 11 సెక్టార్లు, 66 ప్రదేశాలుగా విభజన.**

శ్రీశైలం ఫిబ్రవరి 13 పల్లె వెలుగు )స్వఛ శ్రీశైలం నిర్వహణలో భాగంగా క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య స్వఛసేవా కార్యక్రమం నిర్వహించబడింది. తరువాత ప్రసాద విక్రయకేంద్రాలు, ఆలయమాడవీధులు, క్యూకాంప్లెక్సు, సాక్షిగణపతి ఆలయం, హాటకేశ్వరం, శిఖరేశ్వరం మొదలైన చోట్ల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ స్వఛ శ్రీశైలం కార్యక్రమములో భాగంగా ప్రతి గురువారం కూడా ఈ స్వఛసేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. కాగా పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడం జరిగింది. పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు కూడా దేవస్థానం శాఖాధిపతులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించడం జరిగింది. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమములో పలు ప్రధాన రహదారులు ఆలయమాడవీధులు, గంగాధరమండపం నుంచి తూర్పువైపున నందిగుడి వరకు గల ప్రదేశం, దక్షిణం వైపున అలంకారేశ్వరాలయం గల ప్రదేశం, దర్శన క్యూకాంప్లెక్సు, విరాళాల సేకరణ కేంద్ర ప్రాంగణం మరియు పరిసరాలు, అన్నప్రసాద వితరణ భవన పరిసరాలు, సి.ఆర్.ఓ కార్యాలయ పరిసరాలు, దేవస్థానం వైద్యశాల పరిసరాలు, గంగాగౌరీసదన్ పరిసరాలు, మల్లికార్జునసదన్ పరిసరాలు, గణేశసదన్ పరిసరాలు, టూరిస్ట్ బస్టాండ్ పరిసరాలు, సెంట్రల్ పార్కింగ్ ప్రదేశం, మల్లమ్మ కన్నీరు పరిసరాలు, పంచమఠాల పరిసరాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిసరాలు, సర్వతోభద్రవన పరిసరాలు, కల్యాణకట్ట పరిసరాలు, ఆర్టీసి బస్టాండు, పాతాళగంగమెట్లమార్గం, పాతాళగంగ స్నానఘట్టాలు, భ్రమరాంబా అతిథిగ ృహ పరిసరాలు, సాక్షిగణపతి ఆలయ పరిసరాలు, హాటకేశ్వరాలయ పరిసరాలు, శిఖరేశ్వర ఆలయ పరిసరాలు మొదలైన 60 చోట్లకు పైగా ఆయా ప్రదేశాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం జరిగింది.





## మండపేట రూరల్ సిఐ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ బి కృష్ణారావు



మండపేట చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 13 పల్లె వెలుగు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష? రావు గురువారం మండపేట రూరల్ సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం పెండింగ్ కేసులపై ఆరా తీశారు. రూరల్ పరిధిలోని ఉన్న స్టేషన్ రికార్డులు తనిఖీ చేసి పలు సూచనలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్ ఆశ్రయించి వచ్చిన కంప్లైంట్ వ్యక్తులతో మర్యాదపూర్వకంగా ఉండాలని, శాంతి భద్రతలు పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తే అది మన వృత్తికి గౌరవాన్ని పెంచుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ మార్కద్రవ్యాలు వంటి గంజాయి, మద్యంపై ఈగల్ స్క్వాడ్ పనిచేస్తుందన్నారు. గత కొంతకాలంగా గంజాయి రవాణా తగ్గిందన్నారు. స్టేషన్ పరిధిలో సిసి కెమెరాల పటిష్టంగా ఉండే విధంగా భద్రపరుచుకోవాలని స్టాప్ కి సూచనలు ఇచ్చారు, ప్రస్తుతం అన్ని సిసి కెమెరాల పనితీరుపై అడిగి తెలుసుకున్నారు సీసీ కెమెరాలు నేరస్తులను గుర్తించటానికి ఎంతో ముఖ్యమని నిర్లక్ష్యంగా ఉండకూడదు అని వివరించారు. పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అదుపుచేసేందుకు అధికారులతో మాట్లాడి ట్రాఫిక్ ఎక్కువున్న ప్రాంతాల్లో సిగ్నల్స్ ఏర్పాటు చేసే విధంగా అధికారులతో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డిఎస్పి బి రఘువీర్, రూరల్ సీఐ పీతల దొర రాజు, నియోజకవర్గ ముగ్గురు సర్కిల్ ఎస్సైలు, రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు గల శివాలయంకి ఆంప్లీ ప్లేయర్ ని విరాళం గా ఇచ్చిన వార్డు టిడిపి ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు



నంద్యాల జిల్లా బ్యూరో :-ఫిబ్రవరి 13 పల్లె వెలుగు నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు గల శివాలయం కి మాహా శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తి పాటలు, భజన చేసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుంది అని ఆంప్లీ ప్లేయర్ ని విరాళంగా ఇచ్చిన వార్డు టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ఈ కార్యక్రమంలో ఉమాకాంతయ్య,నారాయణ, రమణ,జాఫర్ తదితర వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోహన్‌బాబుకు సుప్రీం కోర్టులో ఊరట

న్యూఢిల్లీ: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 13 పల్లె వెలుగు సినీ నటుడు, దర్శక, నిర్మాత.. డైలాగ్ కింగ్ మోహన్‌బాబు కు సుప్రీం కోర్టు లో ఊరట లభించింది. జర్నలిస్టు పై దాడి కేసు లో ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన సుప్రీంకోర్టులో ఫిటీషన్ వేశారు. దీనిపై గురువారం విచారణ జరిపిన న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసును జస్టిస్ సుదాంశ్ దులియా ధర్మాసనం విచారణ జరిపింది. గత విచారణ సందర్భంగా మోహన్‌బాబుపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు తెలంగాణ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా జర్నలిస్ట్‌పై జరిగిన దాడికి తాను బహిరంగంగా క్షమాపణ చెప్పానని.. నష్ట పరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నానని మోహన్ బాబు ధర్మాసనానికి చెప్పారు.

**జర్నలిస్టుపై మోహన్‌బాబు దాడి..** కాగా జర్నలిస్టుపై దాడి కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ సినీ నటుడు మోహన్‌బాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. మోహన్‌బాబు ఆయన కుమారుడు మంచు మనోజ్ మధ్య ఘర్షణల నేపథ్యంలో జల్‌పల్లిలో ఉన్న మోహన్‌బాబు ఇంటికి వార్తల కవరేజీ కోసం వెళ్లిన తనపై మోహన్‌బాబు దాడి చేశారని పేర్కొంటూ జర్నలిస్టు రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పహడీ షరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ మోహన్‌బాబు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు కొట్టివేసింది. గత ఏడాది డిసెంబరు 10న మోహన్ బాబు తనయుడు మంచుమనోజ్ విజ్ఞప్తి మేరకు ఆయన వెంట మీడియా మోహన్ బాబు ఇంటికి రాగా ఆయన ఒక విలేకరి దగ్గరున్న మైక్‌ను లాక్కొని తల మీద కొట్టారు. తీవ్ర గాయాల పాలైన విలేకరిని ఆస్పత్రిలో చేర్చారు. రాచకొండ పోలీసులు మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసుకుసంబంధించి కోర్టులో వాదనల సందర్భంగా జర్నలిస్టు రంజిత్ తరఫు న్యాయవాది వాదిస్తూ, మోహన్‌బాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వరాదని కోరారు. జర్నలిస్టుపై దాడి చేయడమే కాకుండా గొంతు పట్టి నులి మారని చెప్పారు. ఈ మేరకు ఇరు వర్గాలు అఫిడవిట్లు దాఖలు చేశాయి. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది. క్రిమినల్ కేసు కావడంతో డివిజన్ బెంచ్‌కు అప్పీలు చేసే అవకాశం లేదు. దీంతో ముందస్తు బెయిలు కోసం మోహన్‌బాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు..




## ఆత్మ మరియు జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో కత్తెర పురుగు నివారణ చర్య పై రైతులకు శిక్షణ కార్యక్రమం



నంద్యాల ప్రతినిధి :- ఫిబ్రవరి 13 పల్లె వెలుగు నంద్యాల మండల పరిధిలోనిభీమవరం గ్రామంలో ఆత్మ మరియు జిల్లావనరుల కేంద్రం నంద్యాల వారి ఆధ్వర్యం లో కత్తెర పురుగు నివారణ చర్యలపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లావనరుల కేంద్రం వ్యవసాయవధికారి పి. ప్రభావతమ్మ మరియు ఆత్మ బీటీఎం ఉమా మహే శ్వరి మాట్లాడుతూ. ప్రస్తుతం రబీలో సాగైన మొక్క జొన్న పంటలో కకత్తెర పురుగు ఆశిం చడం ద్వారా దిగుబడులు బాగా తగ్గుతాయని వాటి నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఇందుకు గాను ఎకరాకు 6-8 లింగార్షక బట్టలు, పంటలో అక్కడక్కడ పక్షి స్థావరాలు ఏర్పా టు చేయాలని సూచించారు.పురుగు ఉద ృతి అధికంగా ఉన్నచో కార్బో ఫ్యూరాన్ 8-10 కేజీ ల మొక్క సుడులలో వేసుకోవాలని లేదా ఐమా మెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రాముల లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లావనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ప్రభావతమ్మ, ఆత్మ బీటీఎం ఉమా మహేశ్వరి ,రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు కావ్య గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.వ్యవసాయ అధికారి, జిల్లావనరుల కేంద్రం నంద్యాల.



## ఇసుక అక్రమ రవాణాపై కొనసాగుతున్న దాడులు

**స్పెషల్ డ్రైవ్ తో 71 కు చేరిన కేసుల నమోదు**

**ఇకముందు కూడా దాడులు ఇలాగే కొనసాగుతాయి**

మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 13: అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో రాచకొండ పోలీసులు మరోసారి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా చేపట్టే వారిపై రాచకొండ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత కొన్ని రోజులుగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా మీద పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఈ క్రమంలో రెండో రోజు కొనసాగిన స్పెషల్ డ్రైవ్ తో నమోదయిన కేసుల సంఖ్య 71 కి చేరుకుంది. ఎల్బీనగర్ జోన్ %--% 26 కేసులు, మల్కాజిగిరి జోన్ %--% 23 కేసులు, యాదాద్రి- భువనగిరి జోన్ %--% 10 కేసులు, మహేశ్వరం జోన్ - 12 కేసులు ఇలా నాలుగు జోన్లలో మొత్తం 107 మంది నిందితుల మీద 71 కేసులు నమోదు చేయడంతో పాటు 44 ఇసుక డంపులలోని 58 లక్షల 72 వేల రూపాయల విలువైన 3762 టన్నుల ఇసుకను సీజ్ చేసి 9 లారీలు, 5 టిప్పర్లు, ఒక మినీ వ్యాన్ మరియు 8 ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్ మాట్లాడుతూ.. ఇసుక మాఫియాను అరికట్టడంలో రాచకొండ పోలీసులు శక్తి వంచన లేకుండా క ృషి చేస్తున్నారని, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై మరింత కఠినంగా వ్యవహరించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇక ముందు కూడా తమ దాడులు ఇలాగే కొనసాగుతాయని, నేరస్తులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.



## రావూస్ జేఈఈ మెయిన్స్ ర్యాంకర్స్ లను అభినందించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



నంద్యాల జిల్లా బ్యూరో :-ఫిబ్రవరి 14 పల్లె వెలుగు ఎన్ టిఏ వారు ప్రకటించిన 2025 జేఈఈ మెయిన్స్ ఫేస్ 1 లో ఫలితాలలో నంద్యాలలో అధిక సీట్లు సాధించి , పర్సంటేజ్ సాధించిన రావూస్ విద్యార్థులను రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అభినందించారు . అత్యధిక పర్సంటేజ్ సాధించిన బి.పూరే?ష్ రావు 98.059 , కేఎస్ సహస్ర 97.757 , జి శ్రావ్య 96.411 , ఎస్ సభా 95.065 లను సన్మానించడం జరిగింది . ఇంతటి ఫలితాలను సాధించిన కళాశాల యాజమాన్యానికి జేఈఈ అధ్యాపకులకు , తల్లిదండ్రులను అభినందించడం జరిగినది . ఈ సందర్భంగా విద్యార్థులను ఘనంగా మంత్రి ఫరూక్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఏ మౌని చంద్ర , ప్రిన్సిపల్ సుంకన్న , జేఈఈ అధ్యాపకులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com